News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక
Website cknewstv.in

సంపుటి : 04 | సంచిక :309 | ఖమ్మం | శనివారం డిసెంబర్ 20, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## మోదీ, ప్రియాంకాగాంధీ స్నేహపూర్వక సంభాషణ



- స్పీకర్ టీ పార్టీకి హాజరైన మోదీ, ప్రియాంక గాంధీ
- నిరసనలు, ఆందోళనల మధ్య ముగిసిన శీతాకాల సమావేశాలు
- విపక్షాల వ్యతిరేకత నడుమ "జీ-రామ్-జీ" బిల్లుకు ఆమోదం
- సంప్రదాయం ప్రకారం సభ్యులకు తేనీటి విందు ఇచ్చిన ప్రధాని

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ముగిశాయి. డిసెంబర్ 1న ప్రారంభమై 19 రోజుల పాటు సాగిన ఈ సమావేశాలు వాడీవేడి చర్చలు, విపక్షాల ఆందోళనలతో హెూరెత్తాయి. పలు కీలక బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదింపజేసుకుంది. అనంతరం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభను నిరవధికంగా

వివరాలు 2లో..




# నిజాయతీ.. సమగ్రతే ముఖ్యం

- పబ్లిక్ సర్వీస్ అధికారుల ఎంపికలో అవే కీలకం
- నియామకాల్లో పారదర్శకత, నమ్మకాన్ని పెంచాలి
- యూపీఎస్సీ విశ్వసనీయ సంస్థ
- పీఎస్సీ ఛైర్‌పర్సన్ల జాతీయ సదస్సులో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

యూపీఎస్సీ, రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్లు.. సమానత్వాన్ని, సామాజిక న్యాయాన్ని పెంపొందించే దిశగా పనిచేస్తున్నాయని, దేశ పురోగతిలో అవి నిరంతరం భాగస్వాములు కావాలని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ఆకాంక్షించారు. ప్రభుత్వ ఉద్యోగుల ఎంపిక విధానంలో నిజాయతీ, సమగ్రత కలిగిన అభ్యర్థులకు అత్యధిక ప్రాధాన్యమివ్వాలని సూచించారు. మిగిలిన అంశాలకంటే నిజాయతీ, సమగ్రతలే అత్యంత ముఖ్యమైనవని తెలిపారు. శుక్రవారమిక్కడ రామోజీ ఫిల్మ్‌సిటీలో రెండురోజుల పాటు జరగనున్న పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్‌పర్సన్ల 26వ జాతీయ సదస్సులో రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, యూపీఎస్సీ ఛైర్మన్ డాక్టర్ అజయ్‌కుమార్, తెలంగాణ మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క, టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశంతో పాటు పలు రాష్ట్రాల పీఎస్సీల ఛైర్‌పర్సన్లు, ప్రతినిధులు హాజరయ్యారు. రాష్ట్రపతి మాట్లాడుతూ.. "అభ్యర్థుల నైతిక దృక్పథాన్ని అర్థం చేసుకునేందుకు ఇతర సాధనాలు, పద్ధతుల్ని కమిషన్లు గుర్తించాలి. సివిల్ సర్వెంట్లుగా నియమితులయ్యే యువత.. సమాజంలో వెనుకబడిన, అణగారిన, అసహాయుల కోసం పనిచేయాలి. మహిళల అవసరాలు, ఆకాంక్షల పట్ల సున్నితత్వం కలిగి ఉండాలి. సాంకేతికతలో ఎదురయ్యే సవాళ్లను కమిషన్లు ముందుగానే గుర్తించి పారదర్శకతను మరింత బలోపేతం చేయడం, విశ్వసనీయత పెంచడం

వివరాలు 2లో..


### పారదర్శకత, నిష్పక్షపాతం పునాదిగా ఉండాలి: గవర్నర్

గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ.. "పబ్లిక్ సర్వీస్ కమిషన్లు కచ్చితమైన కాలపరిమితితో నిష్పక్షపాతంగా, ప్రతిభ ఆధారిత నియామకాలు చేపట్టాలి. సమర్థులైన వ్యక్తులు ప్రభుత్వ పరిపాలనలోకి వచ్చేలా చూడాలి. ప్రశ్నపత్రం తయారీ నుంచి మూల్యాంకనం, ఇంటర్వ్యూల వరకు ప్రతి ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాతంతో వ్యవహరించాలి. నియామకాలకు పీఎస్సీలు క్యాలండర్ ప్రకటించి.. దాన్ని రాజీ లేకుండా పాటించాలి. టీజీపీఎస్సీ గత ఏడాది లక్ష్యం మేరకు అన్ని పరీక్షలను విజయవంతంగా నిర్వహించి, అర్హులైన యువతకు రికార్డుస్థాయిలో ఉద్యోగాలు కల్పించి జాతీయస్థాయిలో గుర్తింపు పొందింది" అని ప్రశంసించారు.

## హైడ్రా ఆపరేషన్..

### రూ.1,300 కోట్ల విలువైన 13 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం


- నిజాంపేటలో 13 ఎకరాల ప్రభుత్వ భూమికి రక్షణ
- రూ. 1,300 కోట్ల విలువైన స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు
- తాత్కాలిక కట్టడాలను కూల్చివేసిన హైడ్రా అధికారులు
- రెవెన్యూ అధికారుల విజ్ఞప్తి మేరకు కబ్జాలకు అడ్డుకట్ట



మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, బాచుపల్లి మండలం పరిధిలోని నిజాంపేటలో సుమారు రూ.1,300 కోట్ల విలువైన 13 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా అధికారులు శుక్రవారం కాపాడారు. కబ్జాదారుల బారి నుంచి భూమిని రక్షించి, చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. వివరాల్లోకి వెళితే... నిజాంపేట గ్రామంలోని సర్వే నంబర్లు 186, 191, 334లలో ఉన్న ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతోందని బాచుపల్లి రెవెన్యూ అధికారులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఇప్పటికే కొంత భూమి అన్యాక్రాంతమైందని, మిగిలిన స్థలానికైనా వెంటనే రక్షణ కల్పించాలని కోరారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలతో రెవెన్యూ సిబ్బందితో కలిసి హైడ్రా బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాయి.సర్వే నంబర్ 334లో ఇప్పటికే 4 ఎకరాల భూమిలో శాశ్వత నివాసాలు వెలిసినట్లు అధికారులు గుర్తించారు. ఆ నిర్మాణాల జోలికి వెళ్లకుండా, మిగిలిన 13 ఎకరాల స్థలంలో ఉన్న తాత్కాలిక షెడ్లను తొలగించారు. అనంతరం ఆ భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసి, ప్రభుత్వ స్థలమంటూ హైడ్రా బోర్డులను ఏర్పాటు చేశారు.

## మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ..

### తెలంగాణలో 41 మంది లొంగుబాటు



- డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయిన 41 మంది మావోలు
- లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర స్థాయి నేతలు
- ఆపరేషన్ కగార్, కీలక నేతల మృతితో బలహీనపడిన పార్టీ
- మధ్యాహ్నం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించనున్న పోలీసులు

మావోయిస్టు పార్టీకి తెలంగాణలో భారీ ఎదురుదెబ్బ తగిలింది. సుమారు 41 మంది మావోయిస్టులు ఈరోజు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు.

వివరాలు 2లో..

## 74% సమస్యల పరిష్కారం.. గొప్ప విజయం

- ప్రజావాణి వంటి కార్యక్రమం దేశంలో ఎక్కడా లేదు..
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

ప్రజావాణి వంటి కార్యక్రమం దేశంలో ఎక్కడా అమలు కావడం లేదని.. దీనికి ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో 74 శాతం పరిష్కారం కావడం గొప్ప విజయమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం ప్రజాభవన్‌లో



వివరాలు 2లో..

## కాంగ్రెస్ నేతలు నిజమైన గాంధీలు కారు

### భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు తొలగించారంటూ కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఆరోపణలు అర్థరహితమని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. ఆ పార్టీలో ఉన్నది నిజమైన గాంధీలు కాదని, కేవలం పేర్లు మాత్రమే పెట్టుకున్నారన్నారు. భాజపా బలపర్చిన అభ్యర్థుల్లో సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డుసభ్యులుగా గెలుపొందిన



వివరాలు 2లో..

## బెట్టింగ్ యాప్ కేసు.. యువీ, సోనూసూద్ ఆస్తుల జప్తు

- అక్రమ బెట్టింగ్ యాప్ కేసులో పలువురు ప్రముఖుల ఆస్తులు జప్తు
- మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్ప ఆస్తులను అటాచ్ చేసిన ఈడీ
- నటుడు సోనూ సూద్, మాజీ ఎంపీ మిమీ చక్రవర్తి ఆస్తులు కూడా సీజ్
- రూ.1000 కోట్లకు పైగా విలువైన 1xbet మనీలాండరింగ్ కేసులో చర్యలు



ఢిల్లీ: అక్రమ బెట్టింగ్ యాప్‌నకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో విచారణ ముమ్మరంగా సాగుతోంది. ఈ కేసులో తాజాగా మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్(యువీ), రాబిన్ ఉతప్ప, బాలీవుడ్ నటీనటులు సోనూసూద్, నేహాశర్మల ఆస్తుల్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ)

వివరాలు 2లో..



## మళ్లీ భగ్గుమన్న బంగ్లాదేశ్

- హాదీ మరణంతో దేశవ్యాప్తంగా అల్లర్లు
- పత్రికా కార్యాలయాలకు నిప్పంటించిన ఆందోళనకారులు
- అసిస్టెంట్ ఇండియన్ హైకమిషనర్ నివాసంపై రాళ్ల వర్షం
- మూక దాడిలో దీపూ చంద్ర దాస్ మృతి

బంగ్లాదేశ్ మళ్లీ భగ్గుమంది. గతేడాది ఆగస్టులో షేక్ హసీనా నేతృత్వంలోని అవామీలీగ్ ప్రభుత్వాన్ని గద్దె దించిన 'విద్యార్థుల ఉద్యమం'లో కీలక పాత్ర పోషించిన ఇంకిలాబ్ మోంచో యువ నేత షరీఫ్ ఉస్మాన్ హాదీ సింగపూర్‌లోని ఓ ఆసుపత్రిలో గురువారం రాత్రి మరణించడంతో అల్లర్లు చెలరేగాయి. రాజధాని ఢాకా సహా పలు జిల్లాలు హింసాత్మక ఘటనలతో అట్టుడికిపోయాయి. భారత రాయబార కార్యాలయాల ముందు ఆందోళనకారులు




వివరాలు 2లో..

### మీకు 66% స్థానాలు నిజమైతే..

## ఆ 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించండి

వారి నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలకు సిద్ధమా?

సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్



"రాష్ట్రంలో కాంగ్రెస్ 66 శాతం సర్పంచి స్థానాలు గెలుచుకుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెబుతున్నారు.. అంత శాతం ప్రజలు మీ వెంటే ఉంటే.. మీ పార్టీలోకి వచ్చిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి

వివరాలు 2లో..

# మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ.. తెలంగాణలో 41 మంది లొంగుబాటు

- మొదటి పేజి తరువాయి

లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర స్థాయి కీలక నేతలతో పాటు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు కూడా ఉన్నట్లు సమాచారం. ఈ పరిణామం మావోయిస్టు ఉద్యమాన్ని తీవ్రంగా దెబ్బతీసిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. లొంగిపోయిన మావోయిస్టుల వివరాలను వెల్లడించేందుకు డీజీపీ శివధర్ రెడ్డి మధ్యాహ్నం 2:30 గంటలకు మీడియా సమావేశం నిర్వహించనున్నారు. లొంగిపోయిన వారిని మీడియా ముందు ప్రవేశపెట్టి, వారి లొంగుబాటుకు గల కారణాలను వివరించనున్నారు.

"ఆపరేషన్ కగార్"తో మావోయిస్టులపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతున్న విషయం తెలిసిందే. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టుల ఉనికి లేకుండా చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా గతంలోనే ప్రకటించారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా భద్రతా బలగాలు జరిపిన ఎన్‌కౌంటర్లలో హిడ్మా, చలపతి, బస్వరాజ్, గణేశ్ వంటి అనేక మంది కీలక నేతలు ప్రాణాలు కోల్పోయారు. అగ్ర నాయకత్వం అంతమవ్వడంతో పార్టీ ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. ఈ నేపథ్యంలో చాలా మంది మావోయిస్టులు అడవిని వీడి జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకు వస్తున్నారు. తాజాగా ఇంత పెద్ద సంఖ్యలో క్యాడర్ లొంగిపోవడం మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బగా చెప్పవచ్చు.

# 74% సమస్యల పరిష్కారం.. గొప్ప విజయం

- మొదటి పేజి తరువాయి

నిర్వహించిన ప్రజావాణి రెండో వార్షికోత్సవ సమావేశానికి ఆయన హాజరై ప్రసంగించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వ పాలన ప్రజల కోసమేనని సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న విప్లవాత్మక నిర్ణయం ప్రజావాణి ప్రారంభం అని ఉప ముఖ్యమంత్రి భట్టి వివరించారు. ప్రజల సమస్యలు విని.. పరిష్కరించడానికి వారానికి రెండు రోజులు (ప్రతి మంగళ, శుక్రవారాలు) క్రమం తప్పకుండా దరఖాస్తులు తీసుకుంటున్నామన్నారు. వాటిలో 74% సమస్యలు పరిష్కారమైనట్లు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను నిబద్ధతతో పరిశీలించి సమస్యలను పరిష్కరించడానికి ఉద్యోగులు ప్రయత్నం చేయకపోతే ఈ స్థాయిలో విజయం సాధ్యం కాదన్నారు. పెండింగులో ఉన్న మిగిలిన అంశాలనూ పరిష్కరించే అవకాశం ఉందన్నారు. సుపరిపాలనా కేంద్రం సహకారంతో దీనికోసం రాష్ట్ర, జిల్లా స్థాయుల్లో దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను ఏర్పాటు చేసుకున్నట్లు వివరించారు. గతంలో పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించి ప్రజల కోసం కనీసం ప్రజాభవన్ గేట్లు తెరవని వారు కూడా ప్రజావాణి కార్యక్రమాన్ని మొక్కుబడిగా నిర్వహిస్తున్నామని ఇప్పుడు విమర్శించడం దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుందని భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజావాణి విజయగాథలు వింటుంటే సిబ్బంది ఎంత చిత్తశుద్ధితో పని చేస్తున్నారో వివరించి అభినందించేందుకే తాను ఈ సమావేశానికి వచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర సంస్థలు, వ్యవస్థలు ప్రజల కోసం ఉపయోగపడాలనేదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలు ఏమాత్రం భయం లేకుండా వచ్చి.. వారి సమస్యలు చెప్పుకొనేందుకు ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమాన్ని ఆశీర్వదిస్తే వాటి పరిష్కారంలో మరింత ముందుకు వెళతామని భట్టి పేర్కొన్నారు.ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు స్పందించి పరిష్కరించడంలో ప్రభుత్వ శాఖల్లో గృహనిర్మాణశాఖ మొదటి స్థానంలో నిలిచింది. ఇందుకు కృషి చేసిన ఆ శాఖ ఎండీ గౌతమ్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రజావాణి నోడల్ అధికారిణి దివ్యా దేవరాజన్‌లు శుక్రవారం అభినందించి సర్టిఫికెట్ అందజేశారు.

# భగ్గుమన్న బంగ్లాదేశ్

- మొదటి పేజి తరువాయి

భారీ నిరసనలకు దిగారు. చిట్టగాంగ్‌లోని అసిస్టెంట్ ఇండియన్ హైకమిషనర్ నివాసంపై రాళ్ల వర్షం కురిపించారు. ఢాకాలోని భారత రాయబార కార్యాలయం ముందు బారికేడ్లను తొలగించి లోపలకు చొచ్చుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. పత్రికా కార్యాలయాలనూ ఆందోళనకారులు ముట్టడించారు. దేశంలోని ప్రధాన పత్రికలైన ప్రొథోమ్ ఆలో, ది డైలీ స్టార్ భవనాలకు నిప్పంటించారు.ఈ ఘటనల్లో కొందరు పాత్రికేయులు అగ్నికీలల్లో చిక్కుకోగా, వారిని సైన్యం రక్షించింది. ఆందోళనకారులతో మాట్లాడేందుకు ప్రయత్నించిన న్యూ ఏజ్ ఎడిటర్ నూరుల్ కబీర్‌పైనా దాడి జరిగింది. ఈ పరిణామాలతో దేశంలోని ప్రధాన పత్రికలు శుక్రవారం తమ కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశాయి. ఇప్పటికే ధ్వంసమైన బంగ్లాదేశ్ జాతిపిత షేక్ ముజీబుర్ రెహమాన్ నివాసంపై ఆందోళనకారులు మళ్లీ దాడి చేశారు. రాజ్‌షాహీలోని అవామీలీగ్ పార్టీ కార్యాలయాన్ని బుల్డోజర్‌తో నేలమట్టం చేశారు. ఢాకాలోని ప్రముఖ సాంస్కృతిక సంస్థ ఛాయానట్ ప్రాంగణాన్ని ధ్వంసం చేసి నిప్పంటించారు. గతేడాది జులై, ఆగస్టులో విద్యార్థులు ఉద్యమించడంతో షేక్ హసీనా తన ప్రధాని పదవికి రాజీనామా చేసి భారత్‌కు పారిపోయి వచ్చిన సంగతి తెలిసిందే. అనంతరం మహమ్మద్ యూనస్ ముఖ్య సలహాదారుడిగా తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడినా హింసాత్మక ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహిస్తామని యూనస్ ఇటీవల ప్రకటించినా.. పరిస్థితిలో ఏమాత్రం మార్పు రాలేదు.భారత్ వ్యతిరేకి.. హాదీసింగపూర్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన షరీఫ్ ఉస్మాన్ హాదీ.. ఇంకిలాబ్ మోంచో ముఖ్యనేత. బంగ్లా ప్రధాని షేక్ హసీనాకు వ్యతిరేకంగా గతేడాది జరిగిన ఆందోళనల్లో కీలక పాత్ర పోషించారు. ఆ సందర్భంగా భారత్‌పై ఆయన తీవ్ర విద్వేషం వెళ్లగక్కారు. బంగ్లాదేశ్‌లో ఫిబ్రవరిలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ నెల 12 ఆయన ఢాకాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆ సమయంలో ముసుగు వేసుకున్న ఓ వ్యక్తి బైక్‌పై వచ్చి హాదీ తలపై గురిపెట్టి కాల్చారు. వెంటనే ఆయన్ను ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం హాదీని బంగ్లా ప్రభుత్వం సింగపూర్‌కు తరలించింది. గురువారం రాత్రి ఆయన మరణించారని యూనస్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం హాదీ మృతదేహం ఢాకాకు చేరుకుంది. అంత్యక్రియలు శనివారం జరుగుతాయని ఇంకిలాబ్ మోంచో పార్టీ ప్రకటించింది.చెట్టుకు వేలాడదీసి.. ఆపై నిప్పంటించి..ఇస్లాంకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో మయమన్‌సింగ్ జిల్లాలో 25 ఏళ్ల దీపూ చంద్ర దాస్‌పై గురువారం రాత్రి మూక దాడి జరిగింది. కొందరు దుండగులు అతణ్ని తీవ్రంగా కొట్టారు. చెట్టుకు వేలాడదీసి ఉరి తీశారు. అనంతరం రహదారి పక్కన పడేశారు. మళ్లీ కొందరు ఆ మృతదేహానికి నిప్పు అంటించడంతో ఆ రహదారిలో ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ సంఘటనపై మహమ్మద్ యూనస్ తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. ఈ హీనమైన నేరానికి పాల్పడిన వారిని వదిలిపెట్టబోమని పేర్కొన్నారు. పత్రికా కార్యాలయాలపై దాడిని కూడా ఖండించారు. పాత్రికేయులకు క్షమాపణ చెప్పారు. ప్రజలంతా సంయమనం పాటించాలని, మూక హింసకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.భారతీయులు అప్రమత్తంగా ఉండాలితాజా పరిణామాల నేపథ్యంలో బంగ్లాదేశ్‌లోని భారత హైకమిషన్ అడ్వైజరీ జారీ చేసింది. భారతీయులంతా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. "ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా.. ఈ దేశంలో నివసిస్తున్న భారతీయులు, భారత విద్యార్థులు అనవసర ప్రయాణాలు చేయొద్దు. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దు. ఏదైనా ఎమర్జెన్సీ అయితే సాయం కోసం హైకమిషన్, అసిస్టెంట్ హైకమిషన్ కార్యాలయాలను సంప్రదించండి" అని భారత దౌత్యాధికారులు తమ అడ్వైజరీలో వెల్లడించారు.

# నిజాయతీ.. సమగ్రతే ముఖ్యం

ద్వారా ప్రపంచ స్థాయి ప్రమాణా లతో కూడిన అధికారుల బృందాలను తీర్చిది ద్దాలి. సర్వీసులు, పబ్లిక్ సర్వీస్ కమిషన్ల కోసం డాక్టర్ బీఆర్ అంబేద్కర్.. రాజ్యాంగంలో ప్రత్యేక భాగాన్ని కేటాయించి, ప్రత్యేక విధులు, బాధ్యతలకు ప్రాముఖ్యమి చ్చారు.

**జాతి నిర్మాతల కలలు నిజం చేస్తున్న పీఎస్సీలు**

రాజ్యాంగ ఆదర్శాలైన సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం, సమానహోదా, అవకాశాలు దేశం పనితీరుకు ప్రమాణాలుగా ఉన్నాయి. ఈ దిశగా మార్గనిర్దేశం చేస్తూ, సివిల్ సర్వెంట్ల ఎంపికలో జాతి నిర్మాతల కలలను పీఎస్సీలు నిజం చేస్తున్నాయి. యూపీఎస్సీ, రాష్ట్రాల పీఎస్సీలకు పనిచేస్తున్న, పనిచేసిన ఛైర్‌పర్సన్లు, కమిషన్ బృందాలను అభినందిస్తున్నా. అత్యంత విశ్వసనీయత కలిగిన ప్రభుత్వ సంస్థల్లో యూపీఎస్సీ ఒకటి. నిష్పక్షపాతంగా అధికారులను ఎంపిక చేస్తోంది. సివిల్, పబ్లిక్ సర్వీసుల్లో అత్యంత నైపుణ్యం కలిగిన బృందాలను సిద్ధం చేస్తున్న యూపీఎస్సీకి గొప్ప పరపతి ఉంది. వివిధ రాష్ట్రాల పీఎస్సీలు ఆయా రాష్ట్రాల అభివృద్ధిలో భాగస్వాములై.. రాజ్యాంగం నిర్దేశించిన విధులు నిర్వర్తిస్తున్నాయి. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించేలా అడుగులు వేస్తున్నాం. సర్వీస్ కమిషన్లు భవిష్యత్తు అవసరాలకు సిద్ధంగా ఉండే సివిల్ సర్వెంట్ల బృందాన్ని నిర్మించడంలో తమ బాధ్యతలు నిరంతరంగా నిర్వర్తిస్తూనే ఉండాలి" అని సూచించారు.

**సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అవసరం: యూపీఎస్సీ ఛైర్మన్**

యూపీఎస్సీ ఛైర్మన్ అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. "పబ్లిక్ సర్వీస్ కమిషన్ల బలోపేతం కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీవోఈ) ఏర్పాటు చేయాల్సిన అవసరముంది. ఉమ్మడి నిబంధనలు, ఉత్తమ విధానాలను ఒకరితో ఒకరు పంచుకోవడానికి, పారదర్శకతను పెంచేందుకు ఇది ఉపయోగపడుతుంది. రాష్ట్రాల పీఎస్సీల కోసం 100 ముఖ్యమైన న్యాయ తీర్పులతో కూడిన నియమావళి సిద్ధం చేస్తున్నాం. వీటి ఆధారంగా న్యాయవివాదాలను అధిగమించేలా ముందుకు వెళ్లవచ్చు" అని తెలిపారు. కమిషన్లకు సోషల్ మీడియా పెద్దసవాలుగా మారిందని, అభ్యర్థుల్లో అపోహలు సృష్టిస్తూ పీఎస్సీల విశ్వసనీయతను కొన్ని మీడియా వేదికలు దెబ్బతీస్తున్నాయని టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం పేర్కొన్నారు. పారదర్శక నియామకాలతో ప్రతిభ ఆధారంగా అత్యుత్తమ అభ్యర్థులను ఎంపిక చేస్తున్నామన్నారు. ఈ సదస్సుకు 24 మంది పీఎస్సీల ఛైర్మన్లు వచ్చారని తెలిపారు.

## బెట్టింగ్ యాప్ కేసు.. యూవీ, సోనూసూద్ ఆస్తుల జప్తు

- మొదటి పేజి తరువాయి

జప్తుచేసింది.ఆ జాబితాలో నటి ఊర్వశీ రౌతేలా తల్లితో పాటు తృణమూల్ మాజీ ఎంపీ మిమీ చక్రవర్తి, అంకుశ్ హజ్రా (బెంగాలీ నటుడు) కూడా ఉన్నారు. ఈ కేసులో దర్యాప్తు సంస్థ వీరిని ఇప్పటికే విచారించగా.. తాజాగా జప్తుచేసిన ఆస్తుల మొత్తం విలువ రూ.7.93 కోట్లని ఈడీ ఒక ప్రకటనలో తెలిపింది. గతంలో మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌కు చెందిన రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ జప్తుచేసిన సంగతి తెలిసిందే.

## మీకు 66% స్థానాలు నిజమైతే.. ఆ 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించండి

- మొదటి పేజి తరువాయి

ఉప ఎన్నికలకు సిద్ధమా?" అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్.. సీఎంను ఉద్దేశించి సవాల్ విసిరారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో భారాస మద్దతుతో గెలిచిన సర్పంచులకు శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆత్మీయ సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. 'భారాస అధికారంలో ఉండగా ఉప ముఖ్యమంత్రిగా, మంత్రిగా, స్పీకర్ హోదాల్లో పని చేసిన నాయకులు.. ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరి అబద్ధాలు మాట్లాడటం విడ్డూరం. పార్టీ మారిన ఎమ్మెల్యేలను చూస్తే జాలేస్తోంది. భారాస అధికారంలో లేకపోయినా.. కేసీఆర్ కాలు బయటపెట్టకున్నా.. నోరు విప్పి మాట్లాడకున్నా.. రాష్ట్రంలో భారాస గణనీయంగా సర్పంచి స్థానాలు గెలుచుకుంది. పార్లమెంటు ఎన్నికల్లో గెలుపు కష్టం కాదు. కానీ సర్పంచిగా విజయం సాధించడం కష్టం. ప్రతి ఓటూ కీలకం. అందరినీ ఒప్పించి, మెప్పించాల్సి ఉంటుంది' అని అన్నారు. అనంతరం సర్పంచులుగా ఎన్నికైన వారిని జ్ఞాపికలతో సత్కరించారు.

## కాంగ్రెస్ నేతలు నిజమైన గాంధీలు కారు

- మొదటి పేజి తరువాయి

వారికి నిర్మల్ జిల్లాకేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ఆత్మీయ సన్మానసభలో ఆయన మాట్లాడారు. భాజపాకు గాంధీ అంటే గౌరవమని, పథకం పేరు మాత్రమే మారిందన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడిందని, భాజపా మద్దతుదారులపై బెదిరింపులకు దిగిందని మండిపడ్డారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, భారాస ఒక్కటేనని పునరుద్ఘాటించారు. కేటీఆర్, రేవంత్‌ని ఇటీవల అఖిలేశ్‌యాదవ్ కలిశారని, వారికి మధ్యవర్తిత్వం వహించేందుకే ఇదిజరిగిందని ఆరోపించారు.

## మోదీ, ప్రియాంకాగాంధీ స్నేహపూర్వక సంభాషణ

- మొదటి పేజి తరువాయి

వాయిదా వేశారు.ముఖ్యంగా, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మారుస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'జీ-రామ్-జీ' బిల్లు తీవ్ర దుమారం రేపింది. విపక్షాలు దీనిని తీవ్రంగా వ్యతిరేకించినప్పటికీ, వారి నిరసనల మధ్యే ఈ బిల్లు ఆమోదం పొందింది. సమావేశాల చివరి రోజుల్లో ఈ బిల్లుపైనే ప్రధానంగా చర్చ జరిగింది.సమావేశాలు ముగిసిన అనంతరం, స్పీకర్ ఓం బిర్లా సభ్యులకు టీ పార్టీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ నాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ, ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలేతో పాటు అధికార, ప్రతిపక్షాలకు చెందిన పలువురు నేతలు హాజరయ్యారు.మరోవైపు, ప్రియాంక గాంధీ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో భేటీ అయి, తన నియోజకవర్గమైన వయనాడ్‌లోని రహదారుల సమస్యలపై చర్చించారు.

## తమిళనాడు, గుజరాత్‌లలో కోట్లలో ఓట్ల తొలగింపు!

**తమిళనాడులో ప్రత్యేక సవరణ.. 97 లక్షలకు పైగా ఓట్ల తొలగింపు**

**గుజరాత్‌లోనూ 73 లక్షల ఓట్లకు కోత పెట్టిన ఎన్నికల సంఘం**

**మరణం, శాశ్వత వలస, డూప్లికేట్ ఓట్ల ఏరివేతలో భాగంగా చర్యలు**

**సీఎం స్టాలిన్ నియోజకవర్గంలోనే లక్షకు పైగా ఓట్లు గల్లంతు**



దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలో ఎన్నికల సంఘం (ఈసీ) చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా పలు రాష్ట్రాల్లో భారీ సంఖ్యలో ఓట్లు తొలగింపునకు గురయ్యాయి. తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాలకు సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితాను ఈసీ శుక్రవారం విడుదల చేసింది. ఒక్క తమిళనాడులోనే సుమారు 97.37 లక్షల ఓట్లను జాబితా నుంచి తొలగించినట్లు అధికారులు ప్రకటించారు.రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అర్చనా పట్నాయక్ తెలిపిన వివరాల ప్రకారం ఈ తొలగింపుల తర్వాత తమిళనాడులో మొత్తం ఓటర్ల సంఖ్య 6.41 కోట్ల నుంచి 5.43 కోట్లకు తగ్గింది. తొలగించిన వారిలో 26.94 లక్షల మంది మరణించగా, 66.44 లక్షల మంది శాశ్వతంగా వేరే ప్రాంతాలకు వలస వెళ్లారని, మరో 3.39 లక్షల డూప్లికేట్ ఓట్లు ఉన్నాయని ఆమె వివరించారు.ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ ప్రాతినిధ్యం వహిస్తున్న కొలత్తూర్ నియోజకవర్గంలో 1.03 లక్షల ఓట్లు, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ నియోజకవర్గంలో 89 వేల ఓట్లు తగ్గడం గమనార్హం. రాజధాని చెన్నైలో అత్యధికంగా 14.25 లక్షల ఓట్లు, కోయంబత్తూరు జిల్లాలో 6.5 లక్షల ఓట్లను జాబితా నుంచి తొలగించారు.ఇదే తరహాలో గుజరాత్‌లో 73.73 లక్షల ఓట్లను, ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో 58 లక్షల ఓట్లను ఈసీ తొలగించింది. గుజరాత్‌లో ఓటర్ల సంఖ్య 5.08 కోట్ల నుంచి 4.34 కోట్లకు పడిపోయింది. కాగా, ఈ ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, మార్పులు చేర్పుల కోసం జనవరి 18 వరకు అవకాశం కల్పించారు. ఓటర్లు తమ పేరు జాబితాలో ఉందో లేదో %--జశీవతీం.వషఱ.స్త్రశీజ.ఱఅ--% వెబ్‌సైట్‌లో సరిచూసుకోవాలని అధికారులు సూచించారు. మరోవైపు, కేరళ, యూపీలలో ఈ సవరణ గడువును పొడిగించాలన్న అభ్యర్థనలను పరిశీలించాలని సుప్రీంకోర్టు ఈసీకి సూచించింది.

# రుక్మపూర్ గ్రామ ఉప సర్పంచ్ గా, కొలుపుల రామస్వామి



**డిసెంబర్ 20 (సీ కే న్యూస్) చేగుంట**
చేగుంట మండలం. రుక్మాపూర్ గ్రామంలో, తెలంగాణ రాష్ట్రం రేండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రుక్మపూర్ గ్రామ పంచాయతీ ఎనికలో 3వ వర్డ్ నేంబర్ గ గెలిచి ఉప్ప సర్పంచ్ గ ఎన్నిక రుక్మపూర్ గ్రామ సర్పంచ్ గ నవీన్ కంఛనపలీ గేలుపు. ఉప్ప సర్పంచ్ గ రామస్వామిని ఎకగ్రివంగ ఎనుకొవడం జరిగింది,నాకు సహకరించిన వార్డ్ మెంబర్స్ అందరికి నా హ ృదయ పూర్వకంగా క ృతజ్ఞతలు తెలిపారు, ఎప్పటికి మర్వలేను అందరితో కలిసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకుందాం అని వార్తలు తెలిపారు,

# పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే కార్యకర్తలపై అధిష్టానం చర్య తీసుకుంటుంది.

- మాజీ ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి సూచన మేరకు.
- టిఆర్ఎస్ గ్రామ శాఖ ఆదేశానుసారం.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి డిసెంబరు 19.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని గోకారం గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కొందరు స్థానిక సర్పంచ్ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ తరపున అభ్యర్థికి సపోర్టు చేయక పార్టీకి ద్రోహం చేస్తూ పార్టీకి వ్యతిరేకంగా.

కాంగ్రెస్ పార్టీకి సపోర్ట్ చేసినారు టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఫిర్యాదు మేరకు మండల శాఖ ఆదేశానుసారం మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి సూచన మేరకు గోకారం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్తలు మద్దెల ధనంజయ మాజీ గుట్ట డైరెక్టర్, ఎర్ర లింగయ్య,దేశపాక శ్రీకాంత్,వీళ్లను పైల్ల శేఖర్ రెడ్డి సూచన మేరకు పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ గ్రామ శాఖ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేసినారు.
ఏమైనా చెప్పాలంటే మండల పార్టీ కి చెప్పవచ్చా అని కోరినారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై మీరు కూడా స్పందించాలి.

- కల్వకుంట్ల కవితకి వినతి పత్రం అందించిన కాంట్రాక్ట్ కార్మికులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 19,** సింగరేణి ఉత్పత్తి ఉత్పాతకలో పనిచేస్తున్న 32,000 మంది కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంపు సంక్షేమానికి సంబంధించి కల్వకుంట్ల కవిత కూడా స్పందించాలని కోరుతూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు శుక్రవారం మణుగూరు పర్యటనలో భాగంగా పీకే టు ఓసి సందర్శించిన సందరరేగా కవితని కలిసి కాంట్రాక్ట్ కార్మికులు వినతి పత్రం అందజేశారు.
ఈ సందరరేగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల నాయకులు ఆంగోత్ మంగీలాల్ మాట్లాడుతూ గత పాతికేళ్లుగా సింగరేణి సంస్థకు కాంట్రాక్ట్ కార్మికులు సేవలు అందిస్తున్నారని గొర్రె తోక బెత్తడు ఉన్నట్లు ఈనాటికి సింగరేణి కాంటాక్ట్ కార్మికులు జీతాలు పెరగాక కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలు ఇబ్బందులకు గురి అవుతున్నారని ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి జీతాలు మాత్రం అక్కడే ఉన్నాయి దయచేసి సింగరేణి కాంటాక్ట్ కార్మికుల హైపవర్ కమిటీ వేతనాలు అమలయేలా కవిత గారు సింగరేణి సిఎన్ఎండి తోని అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి తో మాట్లాడి వేతనాల పెంపుకు క ృషి చేయాలని అలాగే సంక్షేమానికి సంబంధించి కూడా అనారోగ్యానికి గురై డ్యూటీకి రాలేకపోతే వేతనాలు కట్ చేస్తున్నారని సింగరేణి రైల్వే కాంటాక్ట్ కార్మికుల కు ఒక రోజు గై హాజరైతే చేస్తే రెండు రోజుల వేతనాన్ని కట్ చేస్తున్నారని ఇలా అన్ని విభాగాలలో కూడా పెనాల్టీ పేరుపై కాంట్రాక్టర్లు డబ్బులు వసూలు చేస్తున్నారని ఈ విషయంపై తగు చర్యలు చేపట్టాలని ఆమెని కోరినట్లు మంగీలాల్ తెలిపారు వారు కూడా సానుకూలంగా స్పందించి సింగరిలో భాగస్వాములైన కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమానికి సంబంధించి తమవంతుగా తప్పకుండా క ృషి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు ఈ కార్యక్రమం లో ఓసి టు కాంట్రాక్ట్ కార్మికులు ముత్తమ్మ పద్మ రమాదేవి ఉషారాణి దయాకర్ ఎం రవి తదితరులు పాల్గొన్నారు

# ధర్మసాగర్ లో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ బంగ్లా



**సి.కే న్యూస్ డిసెంబర్ 19 శుక్రవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**స్థానిక ధర్మసాగర్ నడి ఊరు మధ్యలో ఉన్న ప్రభుత్వ బంగ్లా దేనికి ఉపయోగించకుండా ఉండడం బాధాకరం అటువంటి బంగులను గ్రామపంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి ప్రభుత్వానికి సంబంధించిన కార్యక్రమాలకు ఏర్పాటు చేసి గ్రామం ప్రజలకు ఉపయోగించి ఉండాలని గ్రామ ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# విపత్తుల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్‌ల కు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలి.






- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),డిసెంబర్ 19,** వరదలు, పరిశ్రమ ప్రమాదాల నియంత్రణపై ఎన్‌డిఎంఏ వీడియో కానారేన్స్ ద్వారా నిర్వహించిన అవగాహన సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్. వరదలు, పరిశ్రమలలో సంభవించే ప్రమాదాలను సమర్థవంతంగా నియంత్రించేందుకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇందుకు సంబంధించి జిల్లాల్లో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ మాక్ ఎక్సర్సైజ్‌లు నిర్వహించేలా కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు.
శుక్రవారం జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ (ఎన్‌డిఎంఏ) ఆధ్వర్యంలో, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామక ృష్? రావు, ఎన్‌డిఎంఏ అధికారులతో కలిసి వీడియో కానారేన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, జిల్లా స్థాయి అధికారులకు వరదలు, పరిశ్రమ ప్రమాదాల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ వీడియో అవగాహన సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మలతో కలిసి ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కానారేన్స్ హాల్ నుండి పాల్గొన్నారు.
ఈ సందరరేగా ప్రధాన కార్యదర్శి మరియు ఎన్‌డిఎంఏ అధికారులు మాట్లాడుతూ, జిల్లాలలో వరదలు లేదా పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించినప్పుడు అధికార యంత్రాంగం వేగంగా, సమన్వయంతో స్పందించేందుకు ముందస్తు సిద్ధత ఎంతో అవసరమని తెలిపారు. దీనిలో భాగంగా ప్రతి జిల్లాలో విపత్తుల నిర్వహణకు సంబంధించిన మాక్ ఎక్సర్సైజ్‌లు నిర్వహించి, అందుకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే సమీక్షించాలని సూచించారు.
వీడియో కానారేన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామక ృష్? రావు మాట్లాడుతూలి , ఇటీవల వాతావరణ మార్పుల కారణంగా తక్కువ సమయంలో భారీ వర్షాలు కురిసి ఆకస్మిక వరదలు సంభవిస్తున్నాయని, వీటి వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. వరదల సమయంలో ప్రజలకు సకాలంలో సహాయం, పునరావాసం, పునరుద్ధరణ చర్యలు చేపట్టేందుకు ప్రణాళికాబద్ధంగా సిద్ధంగా ఉండాలని తెలిపారు. అలాగే పరిశ్రమ ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు పాటించాల్సిన ప్రామాణిక విధానాలపై (ఎస్.ఓ.పి.) స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించుకోవాలని సూచించారు. ప్రతి పరిశ్రమలో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ ఏర్పాటు చేయడంతో పాటు, ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని తెలిపారు.
వీడియో కానారేన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ , గోదావరి పరివాహక ప్రాంతంలో వరదలు సంభవించినప్పుడు జిల్లాలో చేపడుతున్న ముందస్తు మరియు తక్షణ చర్యలను వివరించారు. వరదల అంచనాల విధానం, ముందస్తు హెచ్చరికల జారీ, కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు, పునరావాస కేంద్రాల నిర్వహణ, లోతట్టు ప్రాంతాలలో శాశ్వత పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ అధికారులకు వివరించారు.
అనంతరం కలెక్టర్ అధికారులకు జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ సూచనలు, గత అనుభవాలను ద ృష్టిలో ఉంచుకొని వరదలు, పరిశ్రమలలో సంభవించే భారీ ప్రమాదాల సమయంలో అధికార యంత్రాంగం సమన్వయంతో స్పందించేలా మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.
ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, మిషన్ భగీరథ ఈఈ నలిని, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, ఇరిగేషన్ ఈజీ అర్జున్ రావు, ఆర్ అండ్ బి శాఖ ఈఈ నాగేశ్వరరావు, డి సెక్షన్ సూపరింటెంట్ వెంకటేశ్వర్లు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెపహాడ్ గ్రామ సర్పంచ్ విజయం సాధించటంతో మొక్కులు చెల్లింపులు..



**సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:**ఆత్మకూర్(యం):- ఈ రోజు మండలంలోని పల్లెపహాడ్ గ్రామ సర్పంచ్ బిఆరెస్ పార్టీ అభ్యర్థి గా సుంకరి మంజుల పరుశురాములు గారు విజయం సాధిస్తే గ్రామ దేవతలకు వడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకుంటాము అని మొక్కారు.పల్లెపహాడ్ గ్రామ సర్పంచ్ గా సుంకరి మంజుల పరుశురాములు ఘనవిజయం సాధించటంతో రేణుక ఎల్లమ్మ తల్లికి%ఒ%దుర్గమాతకి గజ్జెల్లి రేణుక-శంకరయ్య దంపతులు మరియు కప్రాయపల్లి కట్ట మైసమ్మకి గజ్జెల్లి మహేశ్వరి-మహేష్ దంపతులు వడి బియ్యం పోసి తమ మొక్కులను చెల్లించు కోవటం జరిగింది.

# మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్ గారి సహకారంతో నేతాజీ యువజన మండలి కి ఐమాక్స్ లైట్లు అందజేత



**సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:** ఆత్మకూరు యువత పోలీస్ ఆర్మీ ఉద్యోగ సాధనలో మరియు క్రీడలలో ముందు ఉండాలనే ఉద్దేశంతో వారు చీకట్లో కూడా సాధన చెయ్యడానికి ఇబ్బంది కలగకుండా మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్ గారు నేతాజీ యువజన మండలికి సుమారు 1,10,000/- రూపాయల విలువ గల హైమస్ట్ లైట్స్ స్థంభం మరియు 5 లైట్స్ ఇవ్వడం జరిగింది.

## గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లకు అభినందనలు తెలియజేసిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక గౌడ్



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) డిసెంబర్ 19:**మునుగోడు నియోజకవర్గం లో గ్రామపంచాయతీ ఎన్నికల్లో అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందినారు అని, గెలుపొందిన సర్పంచ్ గెలుపొందిన సర్పంచ్ వార్డ్ మెంబర్లకు, వార్డ్ మెంబర్లకు అభినందనలు తెలియజేస్తూ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ వార్డ్ మెంబర్ల ను గెలిపించినారని, రాజగోపాల్ రెడ్డి సహకారంతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, సొంత నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తూ నియోజకవర్గంలో అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకున్న రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాజగోపాల్ రెడ్డి త్వరలో మంత్రి కాబోతున్నారని మౌనిక గౌడ్ తెలియజేశారు.

## తిమ్మినేనిపాలెం -పోలంపల్లి (వయా చిన్నమండవ) కొనసాగుతున్న బీటీ రోడ్డు పనులు.



ఈ రోడ్డు నిర్మాణం పట్ల భట్టి విక్రమార్క కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :**తిమ్మినేనిపాలెం నుండి పోలంపల్లి వరకు చిన్నమండవ మీదుగా రూ. 9 కోట్ల వ్యయంతో 5.5 మీటర్ల (18 అడుగుల) వెడల్పుతో బీటీ రోడ్డు నిర్మాణం కొనసాగుతోంది.
ఈ రోడ్డు పూర్తయితే చింతకాని మరియు ముదిగొండ మండల ప్రజలకు ఆంధ్ర ప్రాంతానికి వెళ్లేందుకు సులభమైన మార్గం అందుబాటులోకి వస్తుంది. రాకపోకలు సౌకర్యవంతంగా మారి వ్యాపారం, వ్యవసాయం, విద్య, వైద్య అవసరాలకు ఎంతో ఉపయోగపడుతుంది.
ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కి మరియు నిధుల మంజూరులో సహకరించిన చింతకాని మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు గారికి గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.
అభివృద్ధి దిశగా ఇది మరో కీలక అడుగు.

## ఇటీవల మరణించిన, నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత.


- మాజీ ఎం,పీ,పి, చిట్టేడి జనార్దన్ రెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 19.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల%శీ% ఆరూరు గ్రామంలో ఇటీవల మరణించిన పఠం వెంకటేశం మరణించడం జరిగింది, వారి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ .చి ట్టె డి జనార్దన్ రెడ్డి 5000 రూపాయలు, మరియు యువ నాయకులు,చిట్టెడి అభితే జ్ రెడ్డి ( నాని ) 5000. వేలు రూపాయలు. 10 వ వార్డ్ మెంబర్ ఆవుల బిక్షపతి 3000 వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మదర్ డైరీ పాల చైర్మన్ నిమ్మల స్వామి, జాడ నవీన్, ఆముదం గణేష్, బోగారం దాసు, మెరుగు ప్రమోద్ కుమార్, మైనార్టీ నాయకులు ఎండి ఫజల్ , తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు,

## చేగుంట మండల నూతన సర్పంచులకు శుభాకాంక్షలు,

- మాజీ సర్పంచ్, స్వర?లత భాగ్యరాజ్



**డిసెంబర్ 19 (సీ కే న్యూస్) చేగుంట:** సర్పంచులు వార్డు సభ్యులకు శుభాకాంక్షలు మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్
మెదక్ జిల్లా చేగుంట మండలంలోని కాంగ్రెస్ పార్టీ తరపున ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన నూతన సర్పంచులు వార్డు సభ్యులకు శుక్రవారం రోజున జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని గ్రామాల ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందిన ప్రతినిధులు గ్రామాల సమగ్ర అభివ ృద్ధికి క ృషి చేయాలని ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను మరింత పెంచాలని ఆయన ఆకాంక్షించారు. విజయం సాధించిన ప్రతి సర్పంచ్ మరియు వార్డు సభ్యులు పేరుపేరునా ఆయన అభినందనలు తెలియజేశారు.

# తెలంగాణ నుంచి గల్ఫ్ కు 50వేల మంది కార్మికులు..

- 2020-25లో దేశవ్యాప్తంగా 21 లక్షలకుపైగా ఎమిగ్రేషన్ క్లియరెన్సులు
- యూఏఈ, సౌదీ అరేబియాలే రాష్ట్ర కార్మికుల ప్రధాన గమ్యస్థానాలు
- వాయు కాలుష్య మరణాలపై స్పష్టమైన ఆధారాలు లేవన్న కేంద్రం
- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ప్రశ్నలకు లిఖితపూర్వక సమాధానాలు ఇచ్చిన కేంద్ర మంత్రులు



**సికె న్యూస్ ప్రతినిధి,న్యూ ఢిల్లీ:** విదేశీ ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లే కార్మికుల్లో తెలంగాణ కీలకంగా ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి. 2020 నుంచి 2025 డిసెంబర్ 9 వరకూ తెలంగాణ నుంచి మొత్తం 49,879 ఎమిగ్రేషన్ క్లియరెన్స్‌లు (%ఙజ%లు) జారీ అయ్యాయని కేంద్రం లోక్‌సభలో తెలిపింది. ఈ అంశాన్ని పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి గురువారం లేవనెత్తారు. దీనికి కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. దేశంలో వాయు కాలుష్యం మరణాలకు సంబంధించి అడిగిన మరో ప్రశ్నకు కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి సమాధానం తెలిపారు.

తెలంగాణ నుంచి విదేశాల్లో ఉన్న వలస కార్మికుల సంఖ్య ఇలా..

తెలంగాణ నుంచి అత్యధికంగా యూఏఈ 18,585 మంది కార్మికులు ఉన్నట్లు కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి తెలిపారు. ఆ తర్వాత సౌదీ అరేబియాలో (11,081), ఒమాన్ (5,910), ఖతార్ (5,304), కువైట్ (4,274) దేశాలు ఉన్నాట్లు పేర్కొన్నారు. ప్రధానంగా నిర్మాణ, సేవారంగాలు, పారిశుధ్య, రవాణా రంగాల్లో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉండటమే ఇందుకు కారణమని కేంద్రం వివరించింది. వలస కార్మికుల్లో పురుషులే అధికంగా ఉన్నారని, మహిళల సంఖ్య పరిమితంగానే ఉందని తెలిపారు.

కార్మికుల భద్రత, హక్కుల పరిరక్షణకు దౌత్య కార్యాలయాల ద్వారా పరిరక్షణ

విదేశీ ఉపాధికి వెళ్లే తెలంగాణ కార్మికుల భద్రత, హక్కుల పరిరక్షణ కోసం ఇ-మైగ్రేట్ పోర్టల్, భారత దౌత్య కార్యాలయాల హెల్ప్‌లైన్లు, ప్రవాసీ భారతీయ సహాయ కేంద్రాలు పనిచేస్తున్నాయని కేంద్రం పేర్కొంది. విదేశాలకు వెళ్లే ముందు అవగాహన శిక్షణ, ఒప్పందాల పరిశీలన, బీమా సదుపాయాలు కల్పిస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు.

దేశంలో వాయు కాలుష్య మరణాలకు సంబంధించి..

ప్రజారోగ్యానికి సంబంధించి దేశంలో వాయు కాలుష్య తీవ్రత, మరణాల గురించి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అడిగిన మరో ప్రశ్నకు కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్ సమాధానం ఇచ్చారు. దేశంలో వాయు కాలుష్యం (%ూవీ%2.5) వల్లే మరణాలు సంభవిస్తున్నాయని నిర్ధారించే స్పష్టమైన, తుది ఆధారాలు లేవని కేంద్ర ఆరోగ్య శాఖ స్పష్టం చేసింది. గాలి కాలుష్యం ఆరోగ్యంపై ప్రభావం చూపే అంశాల్లో ఒకటేనని, అయితే ఆహారపు అలవాట్లు, వృత్తి సంబంధిత పరిస్థితులు, సామాజిక%-%ఆర్థిక స్థితి, వైద్య చరిత్ర, రోగనిరోధక శక్తి, వారసత్వ లక్షణాలు వంటి పలు అంశాల సమ్మేళనంతోనే వ్యాధులు, మరణాలు సంభవిస్తాయని వివరించారు.

## లింగరాజు పల్లి నూతన సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి గారిని శాలువాతో సన్మానం

ఆత్మకూరు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన ఉప్పలయ్య



**సీకే న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:**లింగరాజు పల్లి గ్రామ నూతన సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి గారిని ఆత్మకూరు మాజీ మండల పార్టీ అధ్యక్షులు మరియు కూరేళ్ల మాజీ సర్పంచ్ భాషా బోయిన ఉప్పలయ్య సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎర్ర నరేందర్ రెడ్డి ఎర్ర నవీన్ రెడ్డి బోయిని మచ్చగిరి నరేందర్ రెడ్డి మెట్టు నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వాహనం ఢీకొని నలుగురికి తీవ్ర గాయాలు




**డిసెంబర్ 19 (సీ కే న్యూస్) చేగుంట** :చేగుంట మండల్ ఉల్లి తిమ్మాయిపల్లి గ్రామ కమాన్ వద్ద రుక్మాపూర్ గ్రామానికి చెందిన, మైలారం కుమార్, శ్రీరామ్ నవీన్, పోచబోయిన నాగబాబు, బోయిని చిన్నస్వామి, శుక్రవారం కావడంతో చేగుంట సంతలో కూరగాయలు తీసుకొని రెండు బైకుల పైన గ్రామానికి తిరిగి వెళుతుండగా, వారిని వెనుక నుండి గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టినట్లు గ్రామస్తులు తెలిపారు,రుక్మాపూర్ వారిని 108 అంబులెన్స్ ద్వారా తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు చేగుంట ఎస్సై శ్రీ చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు.

## రాజ్ కుమార్ ను లింగాల పరామర్శ.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి** :మండల పరిధిలోని నాగులంచ గ్రామానికి చెందినపురుగు మందు తాగిన పంచాయతీ వర్కర్ మందరాజ్ కుమార్ ను జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు పరామర్శించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి లచ్చయ్య, వంకాయలపాటి సత్యనారాయణ,సామినేని బాబురావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య,కొల్లి బాబు, తోటకూరి చిన్న, నెల్లూరి రమేష్, అంబటి సత్యనారాయణ, ముప్పిడి వెంకటేశ్వర్లు, మంద రమేష్, మంద సైదులు, అన్న పోగు తిరుపతిరావు, షేక్ ఖాసిం తదితరులు ఉన్నారు .

## అద్నాన్ అభినందించిన నాగులవంచ జిపిఓ షేక్ లాల్ జాన్ పాషా

రాష్ట్రస్థాయిలో ప్రధాన స్థానం నిలిచిన అద్నాన్



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి** :రఘునాథపాలెం మండలంలోని కోయ చలక గ్రామానికి చెందిన ఎస్కే అద్నాన్ కరాటేలో ప్రతిభ కనపర్చిన ట్రోఫీతో పాటు బహుమతులు అందుకున్నాడు ... కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో నిర్వహించిన అండర్ - 12 కరాటే ఛాంపియన్షిప్ లో అద్నాన్ పాల్గొని రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచాడు.. ఈ సందర్భంగా నాగులవంచ జీపీఓ షేక్ లాల్ జాన్ పాషా శాలువా సన్మానించి అభినందించారు..

## నిరంతరాయ విద్యుత్ సరఫరాకు పటిష్ట చర్యలు...



- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- పాకబండ యందు 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్ -20**

ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టిందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు శుక్రవారం ఖమ్మం పట్టణం పాకబండ దగ్గర నూతనంగా నిర్మించనున్న 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ అంతరాయం లేని విద్యుత్ సరఫరా లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం 2.5 కోట్ల నిధులతో ఖమ్మం పట్టణంలో పాకబండ వద్ద నూతనంగా 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టిందని, దీని ద్వారా చెరువు బజార్, హౌసింగ్ బోర్డ్, అల్లిపురం క్రాస్ రోడ్ ఐటి హబ్ ఏరియా, రామచంద్రయ్య నగర్, అబ్దుల్ కలాం నగర్, పార్శి బంధం ప్రాంతాలకు విద్యుత్ సరఫరా మెరుగు అవుతుందని అన్నారు.

నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసుకోవాలని, ప్రజాప్రతినిధులు స్థానికంగా జరుగుతున్న అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. మనం చేసే పనులు పది కాలాల పాటు ప్రజలకు ఉపయోగపడాలని, ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఖమ్మం అభివృద్ధికి ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేస్తున్నారని, ప్రతి ఒక్క రూపాయి పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మంత్రి అన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రి వెంట రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, విద్యుత్ శాఖ ఎస్.ఇ. శ్రీనివాస చారి, ఖమ్మం అర్బన్ మండల తహసిల్దార్ సైదులు, కార్పొరేటర్లు, ఇంకా పలు శాఖల అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 2 రోజుల పాటు చేనేత వస్త్రముల ఎగ్జిబిషన్ అండ్ సేల్స్ ....

- డివిజనల్ మార్కెటింగ్ అధికారి వెంకటేశ్వర్లు
- ఇక్కత్ సిల్క్ చీరలపై 40 శాతం, ఇతర అన్ని రకాల వస్త్రాలపై 30 శాతం తగ్గింపు

**సికె న్యూస్ ప్రతినిధి:**ఖమ్మం జిల్లాలో డిసెంబర్ 20, 21 తేదీలలో రెండు రోజులపాటు టిఎన్జిఓ యూనియన్ భవన్ నందు చేనేత వస్త్రముల ఎగ్జిబిషన్ సేల్స్ ఏర్పాటు చేశామని డివిజనల్ మార్కెటింగ్ అధికారి బొట్టు వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర చేనేత పారిశ్రామికుల సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో డిసెంబర్ 20, 21 తేదీలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు టిఎన్జిఓ యూనియన్ భవన్ నందు చేనేత వస్త్రములు ఎగ్జిబిషన్ సేల్స్ ఏర్పాటు చేశామని అన్నారు.

చేనేత వస్త్రములు ఎగ్జిబిషన్ వద్ద అన్ని రకాల వస్త్రాలపై 30 శాతం, ఇక్కత్ సిల్క్ చీరల పై 40 శాతం తగ్గింపు ఉంటుందని అన్నారు. ఎగ్జిబిషన్ వద్ద నారాయణపేట పీతాంబరి, గద్వాల, రామప్పా సిల్క్, పోచంపల్లి, గొల్లభామ, టస్కర్ పట్టు, ఆర్మూరు పట్టు, వెంకటగిరి, ధర్మవరం పట్టు, గుంటూరు జరీ చీరెలు, ఫ్యాన్సీ కాటన్ చీరలు, బెడ్ షీట్స్, కార్పెట్లు, లుంగీలు మొదలగు లభిస్తాయని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని డివిజనల్ మార్కెటింగ్ అధికారి వెంకటేశ్వర్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## డిజాస్టర్ మేనేజ్మెంట్ మాక్ ఎక్సర్సైజ్ నిర్వహణకు ప్రణాళిక సిద్ధం....

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- వరదలు, పరిశ్రమ ప్రమాదాల నియంత్రణ పై జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ వీడియో సమావేశం ద్వారా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న పాల్గొన్న జిల్లా కలెక్టర్




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్ -20:**డిజాస్టర్ మేనేజ్మెంట్ మాక్ ఎక్సర్సైజ్ నిర్వహణకు ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

వరదలు, పరిశ్రమ ప్రమాదాల నియంత్రణపై శుక్రవారం జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ ఆధ్వర్యంలో ఎన్డిఎంఎ అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు వీడియో సమావేశం ద్వారా జిల్లా కలెక్టర్ లు, అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ వీడియో అవగాహన సమావేశంలో ఖమ్మం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సిఎస్., ఎన్డిఎంఎ అధికారులు జిల్లాలలో వరదలు, పరిశ్రమల ప్రమాదాలు జరిగి నప్పుడు స్పందించాల్సిన తీరుపై ముందస్తుగా జిల్లాలలో మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించాలని, దీనికి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించి పలు సూచనలు చేశారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న సీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ తరచూ వాతావరణంలో వస్తున్న మార్పుల కారణంగా ఆకస్మికంగా తక్కువ సమయం లో కురిసే భారీ వర్షాలతో వచ్చే వరదల వల్ల అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నా యని అన్నారు. వరదల సమయంలో ప్రజలకు మెరుగైన పునరుద్ధరణ చర్యలు చేపట్టేందుకు ప్రణాళికా బద్ధంగా సిద్దం కావాలని అన్నారు. పరిశ్రమ ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో పాటించాల్సిన పద్దతుల ఎస్.ఓ.పి. తయారు చేసుకోవాలని అన్నారు. ప్రతి పరిశ్రమ నందు డిజాస్టర్ మేనేజ్మెంట్ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు.

అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ సూచనలు, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వరదలు, పరిశ్రమ భారీ ప్రమాదాల సమయంలో అధికార యంత్రాంగం స్పందించాల్సిన తీరుపై మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి. రామారావు, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, ఆర్టిఓ వెంకటరమణ, డిఈఓ చైతన్య జైని, మునిసిపల్ ఎస్ఇ రంజిత్, పోలీస్, ఫైర్, పరిశ్రమలు, విద్యుత్, సంబంధిత శాఖల అధికారులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, తహసీల్దార్లు రాంప్రసాద్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సౌలభ్యం కోసమే ఫర్టిలైజర్ బుకింగ్ యాప్

- ఎస్. విజయ చంద్ర , సహాయ వ్యవసాయ సంచాలకులు ౨ మధిర





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలంలో సహాయ వ్యవసాయ సంచాలకులు స్వర్ణ విజయ చంద్ర గారు చింతకాని లోని కోదుమూరు మరియు చింతకాని గ్రామాలలో పర్యటించడం జరిగింది. ప్రస్తుత యాసంగి సీజన్లో యూరియా కొనుగోలు చేయుటకు వ్యవసాయ శాఖ తీసుకువచ్చిన ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ గురించి వివరించడం జరిగింది. గత వాన కాలంలో యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడిన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ యాప్ ను అమలులోకి తీసుకురావడం జరిగింది అని వివరించారు. రైతులు ఈ యాప్ ద్వారా జిల్లాలో అందుబాటులో ఉన్న యూరియాను వారి యొక్క పంటను బట్టి వారికున్న విస్తీర్ణాన్ని బట్టి జిల్లాలో ఏ డీలర్ అయినా ఏ సొసైటీలో అయినా అందుబాటులో ఉన్న యూరియాను బుక్ చేసుకోవడం జరుగుతుంది అని సూచించారు. ఒకసారి బుక్ చేసుకున్న తర్వాత 24 గంటల లోపు ఆ రైతు బుక్ చేసుకున్న డీలర్ దగ్గరికి వెళ్లి కొనుగోలు చేయవచ్చు అని సూచించారు. ఏదైనా పరిస్థితులలో 24 గంటల లోపు యూరియాను తీసుకోనట్లయితే ఆ యొక్క బుకింగ్ రద్దు అవుతుంది మళ్లీ రైతులు బుక్ చేసుకోవాల్సి ఉంటుంది అని సూచించారు. ఇందులో పట్టాదారులు, పట్టా పుస్తకాలు లేని వాళ్ళు మరియు కౌలు రైతులు యూరియాను బుక్ చేసుకునే వెసులుబాటు ఉంది అని సూచించారు. కౌలు దారులు అయితే వాళ్ళు ఎవరి దగ్గర అయితే కౌలుకు తీసుకున్నారు వారి యొక్క పట్టాదారు పాస్ బుక్ నెంబరు ద్వారా బుక్ చేసుకోవచ్చు .అయితే ఆ పట్టాదారు ఓటీపీ చెప్పాల్సి ఉంటుంది .ఈ యొక్క యాప్ ను రైతులకు అలవాటు చేయటానికి మరియు అవగాహన కల్పించడానికి ప్రతి ఔట్లెట్ దగ్గర వ్యవసాయ శాఖ ద్వారా ఒక వ్యక్తిని నియమించడం జరుగుతుంది లేదా సంబంధిత ఏఈ ఓ రైతులకు సహాయం చేయడం జరుగుతుంది అని సూచించారు. కాబట్టి రైతులందరూ కూడా ఈ యొక్క యాప్ను వినియోగించుకొని యూరియాను కొనుగోలు చేయవచ్చు అని సూచించారు. ఈ క్రింద తెలిపిన లింకు ద్వారా యాప్ను ప్లే స్టోర్లో డౌన్లోడ్ చేసుకోవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోములపల్లి మానస, సొసైటీ సీఈవో మారగని శ్రీనివాస రావు, వ్యవసాయ విస్తరణ అధికారులు తేజ, ఆయేషా మరియు రైతులు పాలొన్నారు.

## ప్రభుత్వ భూమిని రక్షించిన అటవీ అధికారిని సత్కరించిన: కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి..

**రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్, సికె న్యూస్ ప్రతినిధి:**సాహెబ్‌నగర్ కాలనీ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 201/1 లో ఉన్న 102 ఎకరాల భూమి గుర్రంగూడా రిజర్వ్ ఫారెస్ట్‌కు చెందినదేనని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన నేపథ్యంలో, ప్రభుత్వ భూమిని పరిరక్షించిన అటవీ శాఖ అధికారులను శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్, జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, గుర్రంగూడ లోని అటవీ శాఖ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (%ఖీ=ూ%) శ్రీ శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు. అలాగే, ఈ అటవీ భూమిలోని కొంత భాగాన్ని ప్రజల ఆరోగ్యానికి ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలని, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, పిల్లల ఆటపరికరాలతో కూడిన నూతన పార్కు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ అధికారులను కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన అటవీ శాఖ అధికారులు, ఈ విషయాన్ని త్వరలోనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి, అవసరమైన అనుమతులు పొందిన అనంతరం పార్కు ఏర్పాటుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ కస్నా నాయక్, బి.ఎన్. రెడ్డి నగర్ కాలనీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, వైదేహి నగర్ కాలనీ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ అధ్యక్షులు కృష్ణా రెడ్డి, చైతన్య నగర్ కాలనీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, మాజీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, దేవి పోచమ్మ ఆలయ చైర్మన్ ప్రదీప్ రెడ్డితో పాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ప్రజలను మెప్పించేవిధంగా మన పాలన సాగాలి

- నిస్వార్థమైన సేవ, పారదర్శక పాలన అందించాలి
- సమస్యల పరిష్కారమే ప్రథమ ఎజెండా
- ఒంటరి పోరులో అనూహ్య విజయాలు
- వచ్చేవి ఏ ఎన్నికలైనా సిపిఐదే పై చేయి
- స్థానిక నాయకుల తీరుతోనే పొత్తు చెడింది
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 19,**గ్రామ పంచాయితీ ఎన్నికల్లో సిపిఐ అజేయ శక్తిగా నిలిచిందని, అవాకులు చెవాకులు పేలిన వారి నోళ్లు ఒక్క సారిగా మూతపడ్డాయని, గెలిచిన సిపిఐ సర్పంచ్లు, వార్డు సభ్యులు నిస్వార్థంగా, పారదర్శకంగా ప్రజారంజక పాలన అందించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. నూతనంగా గెలుపొందిన సర్పంచ్లు, వార్డుసభ్యుల అభినందన సభ శుక్రవారం స్థానిక కొత్తగూడెం క్లబ్ లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా విచ్చేసిన కూనంనేని మాట్లాడుతూ గెలిచిన సిపిఐ అభ్యర్థులు ఆయా గ్రామ పంచాయితీల్లోని గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ఎజెండాగా ఉండాలని సూచించారు.పోటా పోటీగా ఒంటరి పోరుకు దిగిన సిపిఐ జిల్లా వ్యాప్తంగా 47 సర్పంచ్స్థానాలను మంచి మెజార్టీతో గెలుచుకుందని, అదే విధంగా 57 ఉపసర్పంచ్ పదవులు దక్కించుకోగా, 432 వార్డుల్లో ఎర్రజెండా రెపరెపలాడుతోందన్నారు. మేజర్ గ్రామ పంచాయితీలను సైతం సిపిఐ ఖాతాలో వడ్డాయని తెలిపారు. తాము కాకలు తీరిని రాజకీయ పండితులం అని చెప్పుకునే వారి ప్రాంతాల్లో కూడా సిపిఐ దూసుకుపోయిందని, కొత్తగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ కంటే సిపిఐకి అత్యధిక ఓట్లు పోలయ్యాయని చెప్పారు. ముగిసిన ఎన్నికల్లో సిపిఐకి కాంగ్రెస్ పార్టీ కనీసం మద్దతు తెలపలేదని, కానీ సిపిఐ స్నేహధర్మాన్ని పాటిస్తూ గతంలో కాంగ్రెస్ సర్పంచ్లు ఉన్న స్థానాల్లో తాము పోటికి నిలుపలేదని చెప్పారు. అయినప్పటికీ కాంగ్రెస్ నేతలు వ్యక్తిగత దూషణలకు దిగితూ దిగజారుడు రాజకీయాలు చేశారని, విలువలతో కూడుకున్న రాజకీయాలు, క్రమశిక్షణతో ఉన్న తాము తప్పిదాలకు తావివ్వలేదని చెప్పారు. కొందరు సిపిఐది ఏముందిలే, గత అసెంబ్లీ ఎన్నికల్లో తామే గెలిపించాం, వాళ్లకు అంత సీన్ లేదంటూ అవాకులు చెవాకులు పేలారని, కానీ దిమ్మదిరిగే ఫలితాలు సొంత కావడంతో ఇప్పుడు వారు ఎక్కడున్నారో కూడా అంతు చిక్కడం లేదని యద్దేవా చేశారు. ఇప్పటికైనా మాటలు జారడం మానుకుని స్నేహ బంధాన్ని నిలుపుకుంటే మంచిదని హితవు పలికారు. త్వరలో జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు జరగబోతున్నాయని, ఆ తర్వాత మున్సిపాలిటీ, కార్పోరేషన్ ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. ఏ ఎన్నికలు వచ్చినా సిపిఐ దే పై చేయని, ఆ నాటి రాజకీయ పరిస్థితులు, ఆయా పార్టీల రాష్ట్ర పెద్దల నిర్ణయాల మేరకు కార్యచరణ ఉంటుందన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా మాట్లాడుతూ గెలిచిన అభ్యర్థులు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగాలని, ఓటమి పాలైన వారు కృంగిపోకుండా రానున్న ఎన్నికల్లో సత్తా చాటేందుకు మనోధైర్యాన్ని కూడగట్టుకుని ముందుకు సాగాలని సూచించారు. అనంతరం గెలుపొందిన సర్పంచులు ఉపసర్పంచులతో పాటు వార్డు సభ్యులకు మెమొంటోలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యవర్గసభ్యులు సలిగంటి శ్రీనివాస్, నరాటి ప్రసాద్, సరెడ్డి పుల్లారెడ్డి, దుర్గారాసి వెంకటేశ్వర్లు, వి.పూర్ణచందర్ రావు, మున్నా లక్ష్మీకుమారి, కే సారయ్య, చంద్రగిరి శ్రీనివాసరావు, రేసు ఎల్లయ్య, ఎస్ డి సలీం, చంద్ర నరేంద్ర కుమార్, వాసిరెడ్డి మురళి, మువ్వా వెంకటేశ్వరరావు, బంధం నాగయ్య, ఉప్పుశెట్టి రాహుల్, మండల కార్యదర్శులు, జిల్లా సమితి సభ్యులు, నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# వడ్డెర కాలని వాసుల దాహం తీర్చిన, సర్పంచ్ నర్సింలు

**డిసెంబర్ 19 (సీ కే న్యూస్) చేగుంట:** ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రెడ్డిపల్లి సర్పంచ్
శినాషణ నర్సింలు శుక్రవారం 19 12 2025 చేగుంట మండలం రెడ్డిపల్లి వడ్డెర కాలనీవాసులకు ఎలక్షన్ ముందు ఇచ్చిన మాట ప్రకారం వడ్డెర కాలనీవాసులకు బోరు మోటర్ ఇస్తాను అని వారు మాట ఇచ్చిన ప్రకారం,కాలని వాసులకు సర్పంచ్ బోర్ మోటార్ ఇవ్వడం జరిగింది సర్పంచ్ నరసింహ చేగుంట

మార్కెట్ కమిటీ చైర్మన్ తాడెపు వెంగళరావు. మాట్లాడుతూ.రెడ్డిపల్లి వడ్డెర కాలనీకి బోరు మోటర్ సర్పంచ్ నరసింహ మరియు ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్స్ సమక్షంలో. బోర్ మోటార్అందజేశారు, దానివల్ల కాలనీవాసులకు నీటి సమస్య తీరింది. ఎక్కడైనా నీటి సమస్య అంటే హ సమస్యను త్వరగా పట్టించుకుని నీటి సమస్యను తీరుస్తామని వారు అన్నారు. అలాగే రెడ్డిపల్లి గ్రామంలో గాని కాలనీలో గాని ఎలాంటి సమస్యలు ఉన్న మాది మీది అని వర్గాలు లేకుండా అన్ని వార్డుల సమస్యలు తీర్చడానికి మేము ముందుండి పని చేయడం జరుగుతుందని తెలిపారు,

సర్పంచ్ నర్సింలు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి రెడ్డిపల్లి కాలనీకి ఉపసర్పంచ్ పదవి ఇవ్వడం లేదని వడ్డెర కాలనీ ప్రజలు ఎలక్షన్ ముందు మమ్మల్ని అడిగారు,నన్ను గెలిపిస్తే వాడేర కాలానికి ఉపసర్పంచ్ పదవి ఇస్తామని వారు అన్నారు,మాట ప్రకారం మేము గెలిచాము వారికి ఉపసర్పంచ్ పదవి ఇవ్వడం జరిగిందని అన్నారు. వారు



ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న కళ ఈరోజు నెరవేరిందని వారు చాలా సంతోషించారు. అలాగే ఎన్నో రోజుల నుండి పెండింగ్లో ఉన్న పనులన్నీ మేము ఒక్కొక్కటి తీరుస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ తాడేపు వెంగళరావు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్. సర్పంచ్ శినాషణ నర్సింలు. ఉప సర్పంచ్ ఉప్పుస్వామి. సెక్రటరీ సమీనా సుల్తానా. స్వామి. రాధిక. రేణుక.సరళ. సిద్ధవ.స్వామి.రమేష్. రాజు, హరి.మల్లేష్.వెంకయ్య. దుర్గయ్య. వెంకటి. రాజు. తదితరులు పాల్గొన్నారు.



# విద్యావంతురాలే సర్పంచ్

**20 సంవత్సరాల సిపిఎం గడ్డపై కాంగ్రెస్ జెండా..**

**గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసిన సర్పంచ్ సుధారాణి...**

**తల్లాడ, డిసెంబర్ 19 (సీకే న్యూస్ ప్రతినిధి విజయ్)::** మండల పరిధిలోని గోపాలపేట గ్రామ సర్పంచిగా తాళ్ల సుధారాణి గ్రామపంచాయతీ ఎన్నికలలో చరిత్రలోకి ఎక్కారు, ఇందుకు కారణం గత 20 సంవత్సరాల నుండి ఎర్రజెండా మాత్రమే గెలుస్తూ వస్తుంది, దీనికి భిన్నంగా సర్పంచ్ తాళ్ల సుధారాణి విద్యావంతురాలుగా, ప్రజలకు సేవ చేసే విషయంలో కావచ్చు గ్రామానికి భర్తచేసిన సీసీ రోడ్లు గ్రామ సమస్యలు పరిష్కరించడంలో పనితనం కావచ్చు ఇందుకు నిదర్శనం.

సుధారాణి విషయానికొస్తే కరోనా టైం లోని కరోనా బాధ్యతలకు తనదైన శైలిలో సేవ చేస్తూ జిల్లా వైద్యాధికారుల సైతం తనను మెప్పు పొందారు ఏది ఏమన్నాప్పటికీ కూడా మరొక్కసారి గ్రామ ప్రజల సమస్యల కొరకై గోపాలపేట ప్రజలు అఖండ మెజార్టీ తో గెలిపించినందుకు గోపాలపేట ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నా విజయానికి తోడైన నా భర్తకు కుటుంబ సభ్యులకు గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నాకు రాజకీయ గురువు ఓబుల సీతారామరెడ్డి.





- లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ గా ఇనుపనూరి అచ్చమ్మ.
- ప్రత్యార్థుల పై ఐదు ఓట్లు మెజార్టీతో గెలుపు.
- గ్రామంలో వెల్లివిరిసిన ఆనందోత్సవాలు.

**తల్లాడ, డిసెంబర్ 19 (సీకే న్యూస్ ప్రతినిధి విజయ్) :** ఎంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తెలంగాణ మూడో విడత పంచాయితీ ఎన్నికల్లో లక్ష్మీపురం గ్రామ సర్పంచిగా ఇనుపనూరి అచ్చమ్మ 5 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ప్రశాంత వాతావరణ%శీ% లో జరిగిన ఎన్నికల్లో అచ్చమ్మ ఎన్నికల గుర్తుపై ఓటు వేసి విజయాన్ని అందించారు. అచ్చమ్మ అనంతరం లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ అచ్చమ్మ గెలుపును పురస్కరించికొని గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు .ఈ ర్యాలీలో మాజీ సర్పంచ్ ఓబుల సీతారామరెడ్డి మాట్లాడుతూ,నేను నిలబెట్టిన క్యాండిడేటిపై తన గెలుపు పై నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిపినందుకు స్థానిక ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,కి ఓటు వేసి గెలిపించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గెలుపుతో విశ్రామించకుండా గ్రామస్తులు తనపై ఉంచిన బాధ్యతకు భక్తిశ్రద్ధలతో నెరవేరుస్తాని గ్రామ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఓబుల సీతారామరెడ్డి రెడ్డి తెలిపారు. ఈ విజయోత్సవంలో గ్రామ పెద్దలు. ఓబుల సీతారాం రెడ్డి, ఉప సర్పంచ్ బాలశౌరి, వెల్లంకి శ్రీను, మాజీ సర్పంచ్ అనంతలక్ష్మి, ఇనుపనూరి నరేష్, రామకృష్ణా రెడ్డి, వినపనూరి మరియమ్మ, గుర్రాల అప్పిరెడ్డి, చిలం నారాయణ వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ మండలం సర్పంచ్ లను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



**తల్లాడ/డిసెంబర్19/సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:**తల్లాడ నారాయణపురం బి ఆర్ యస్ పార్టీ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన నూతన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు సన్మాన కార్యక్రమంలో సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక పాలన తో విర్రవీగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి గుణపాఠం చెప్పేందుకు బిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతూ సర్పంచ్ ఎన్నికల్లో అపూర్వ విజయాన్ని అందించిన సత్తుపల్లి నియోజకవర్గ గ్రామీణ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు, వార్డు సభ్యులు తమ గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి నిబద్ధతతో పనిచేయాలి అధికార పార్టీ నుంచి ఎలాంటి వేధింపులు ఎదురైనా మీకు అండగా నిలిచి పోరాడేందుకు నేను సిద్ధంగా ఉన్నాను, సర్పంచ్ ఎన్నికలతోనే కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభమైంది రానున్న జడ్పిటిసి ఎంపిటిసి మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక కాంగ్రెస్ పార్టీకి తప్పక ఓటమి ఎదురుకానుంది. బిఆర్ఎస్ పార్టీకి అఖండ విజయాన్ని అందించిన ప్రతి గ్రామీణ ఓటరుకు ధన్యవాదాలు ప్రజలు మా పై పెట్టిన నమ్మకానికి తగ్గినట్టే మా బి ఆర్ఎస్ పార్టీ సర్పంచుల పనితీరు ఉంటుంది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు పెరిక. నాగేశ్వర రావు,(చిన్నబ్బాయి),గొర్ల. ప్రభాకర్, కోసూరి. ధనలక్ష్మి, కోదూరు. ఉమాదేవి, నల్లగొర్ల. రాధ, వనిగండ్ల. మాధవ రావు, మాజీ ఎంపీపీ దొడ్డ.శ్రీనివాసరావు,బి ఆర్ యస్ పార్టీ మండల అధ్యక్షుడు రెడ్డం.వీర మోహన్ రెడ్డి, దుగ్గిదేవర వెంకట్ లాల్ , టీడీపి మండల నాయకులు ధూపాటి భద్రరాజు,టిడిపి మండల అధ్యక్షుడు సరికొండ శ్రీనివాసరాజు, నాయకులు కేతినేని చలపతిరావు, దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, కొమ్మినేని సత్యనారాయణ, మొక్క కృష్ణార్జున్, కర్నాటి లక్ష్మారెడ్డి, ముఖర దోనేష్, వేమిరెడ్డి చిన్న కృష్ణారెడ్డి, పెరిక. శ్రీలేఖ, గుంటుపల్లి కుమారి, ఎనీక వెంకట్ లక్ష్మి, షేక్ .కమల్,సంగాసాని. శ్రీను, శీలం.శ్రీనివాస రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ కార్యాలయం లో కనిపించని టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది!......

- ఎల్లప్పుడూ కుర్చీలు ఖాళీగానే దర్శనం!
- ప్రజల దర్శనం కోసం ప్రత్యేక సమయం ఏమన్నా వుందా!
- ఇష్టా రాజ్యంగా గాజుల రామరం మున్సిపల్ కార్యాలయం!
- పట్టించుకోని ఉన్నత అధికారులు!




**కుత్బుల్లాపూర్ సీ కే న్యూస్ ప్రతినిధి,**కుత్బుల్లాపూర్:ఓ తెలుగు సినిమాలో అందరూ వచ్చారు ఒక్కసారి వచ్చిపోమ్మా అంటే పెళ్లికూతురు మెరుపు తీగలా ఇలా వచ్చి అలా వెళుతుంది..... సరిగ్గా ఇదే తరహాలో ఉన్నట్టుగా కనిపిస్తుంది గాజులరామారం సర్కిల్ టౌన్ ప్లానింగ్ యంత్రాంగం పనితీరు.తమ ఇష్టా రాజ్యంగా ఉదయం పది దాటాక ఎదో వచ్చామా అన్నటుగా ఒకసారి మున్సిపల్ ఆఫీస్ లో దర్శనం ఇచ్చి వెనువెంటనే ఫిల్డ్ వర్క్ పేరుతో మెల్లగా ఆఫీస్ నుండి జారుకుంటారు!ఇక ఎక్కడ ఫిల్డ్ వర్క్ లో వుంటారో, తమ వ్యక్తిగత పనుల్లో బిజీగా వుంటారో గాజుల రామారం డిప్యూటీ కమిషనర్ కే తెలియాలని స్థానికులు అధికారుల పనితీరుపై పెదవి విరుస్తున్నారు.

కాళీ కుర్చీలే దర్శనం!: గాజుల రామారం సర్కిల్ లో పని చేస్తున్న టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారి నుండి చైన్ మెన్ వరకు ఉదయం నుండి సాయంత్రం వరకు ఏ ప్రాంతంలో విధులు నిర్వహిస్తారో...లేదా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే పనిలో ఏమన్నా బిజీగా వుంటారో కానీ తాము పని చేస్తున్న కార్యాలయంలో క్షణకాలం కూడా కాలు నిలవదు అన్నంత బిజీగా ఉంటారని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు!టౌన్ ప్లానింగ్ అధికారుల దర్శనం కోసం ఆఫీస్ కు వెళ్లే సర్కిల్ పరిధిలోని పలు డివిజన్ ల ప్రజలు అక్కడ కాళీ కుర్చీలే దర్శనం ఇస్తుండటంతో టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది ఇంత బిజీగా వున్నారా అని ముక్కున వేలేసుకుంటున్నారు.

ఆఫీస్ లో వుండరు- ఫోన్ లు ఏత్తరు!: ప్రజా స్వామ్య వ్యవస్థలో ప్రజలకు అందుబాటులో వుంటూ జావాబుదారితనం విధులు నిర్వహించాల్సిన ప్రభుత్వ అధికారులు, సిబ్బంది తమ సమస్యల పరిష్కారం, అనుమానాల నివృత్తి కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలకు అందుబాటులో వుండరు. సరికదా సమాచారం కోసం ఫోన్ లు చేసినా మాట్లాడకుండా నిర్లక్ష్యం వ్యవహారిస్తున్నారు!ప్రదానంగా గాజుల రామారం సర్కిల్ పట్టణ ప్రణాళిక అధికారులు, సిబ్బంది మున్సిపల్ కార్యాలయాన్ని తమ జాగిర్ లాగా తమకు అడ్డుఅదుపే లేదనట్టుగా పనిచేస్తున్నారని ప్రజా విమర్శలు తీవ్రం అవుతున్నాయి.ఇప్పటికైనా జీహెచ్ఎంసి ఉన్నత అధికారులైనా స్పందించి అధికారులు ప్రజలకు జవాబుదారితనంగా ఉండేలా, అప్పుడప్పుడైనా మున్సిపల్ ఆఫీస్ లో ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# షుగర్ ఉన్నవారు పాటించాల్సిన చిట్కాలు ఇవి..

## వీటితో షుగర్‌ను గణనీయంగా అదుపు చేయవచ్చు




డయాబెటిస్.. నేడు ప్రపంచ వ్యాప్తంగా అధిక శాతం మందిని భయపెడుతున్న జబ్బు ఇది. దీని కారణంగా మన దేశంలో ఏటా కొన్ని కోట్ల మంది కొత్తగా షుగర్ వ్యాధి ప్రపంచంలో అడుగు పెడుతున్నారు. టైప్-1, టైప్-2 ఏదైనా రెండింటి వల్ల రక్తంలో ఉన్న షుగర్ స్థాయిలు పెరుగుతాయి. అయితే ఈ రెండింటికీ ట్రీట్‌మెంట్లు కొద్దిగా వేరేగా ఉంటాయి. టైప్-1 కు ఇంజెక్షన్లు ఇస్తే, టైప్-2కు టాబ్లెట్లు ఇస్తారు. ఈ క్రమంలో ఏ తరహా షుగర్ వ్యాధి వచ్చినా దానికి వైద్యులు ఇచ్చే మందులతోపాటు పలు సూచనలు పాటిస్తే దాంతో షుగర్ గణనీయంగా అదుపులోకి వస్తుంది. షుగర్ లెవల్స్ అధికంగా ఉన్నవారు డాక్టర్లు ఇచ్చే మందులను వాడడంతోపాటు పలు సూచనలు పాటిస్తే షుగర్ ను ఎల్లప్పుడూ నియంత్రణలో ఉంచుకోవచ్చు. దీని వల్ల డయాబెటిస్ ఇబ్బంది పెట్టదు.

**దాల్చిన చెక్క, వెల్లుల్లి..**

దాల్చిన చెక్కకు రక్తంలోని చక్కెరను అదుపు చేసే గుణం ఉంది. ఇందులో ఇన్సులిన్ తరహా ఔషధ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలను తగ్గిస్తాయి. అయితే దాల్చిన చెక్కను ఎలా వాడాలంటే.. దీనికి చెందిన పొడిని 3 టేబుల్ స్పూన్ల మోతాదులో తీసుకుని ఒక లీటర్ నీటిలో వేసి మరిగించాలి. 20 నిమిషాల పాటు ఆ నీరు బాగా మరిగాక వచ్చే ద్రవాన్ని వడకట్టి రోజూ ఉదయం, సాయంత్రం భోజనానికి అరగంట ముందు తాగాలి. దీంతో కేవలం కొద్ది రోజుల్లోనే షుగర్ వ్యాధి అదుపులోకి వస్తుంది. అలాగే వెల్లుల్లిలో అలియం సాటివం అనే ఓ రకమైన రసాయనం సమృద్ధిగా ఉంటుంది. ఇది టైప్-2 డయాబెటిస్ వ్యాధిగ్రస్తులకు మంచిది. ఇది వారి రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలను అదుపు చేస్తుంది. నిత్యం ఉదయాన్నే పరగడుపున రెండు వెల్లుల్లి రెబ్బల్ని అలాగే పచ్చిగా తింటుంటే దాంతో షుగర్ వ్యాధి నియంత్రణలో ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

**కరివేపాకులు, జామ ఆకులు..**


రక్తంలోని చక్కెర స్థాయిలను తగ్గించే గుణాలు కరివేపాకులోనూ ఉన్నాయి. వీటిలోని ఔషధ కారకాలు డయాబెటిస్‌ను అదుపు చేస్తాయి. నిత్యం ఉదయం, సాయంత్రం భోజనానికి అరగంట ముందుగా గుప్పెడు కరివేపాకు ఆకులను తింటుంటే దాంతో చక్కెర వ్యాధి నయం అవుతుంది. అదేవిధంగా జామ ఆకులు కొన్నింటిని తీసుకుని నీడలో ఎండబెట్టి పొడి చేసుకోవాలి. దీనికి 3 గ్రాముల జీలకర్ర పొడి కలపాలి. ఈ మిశ్రమాన్ని ఒక గ్లాస్ నీటిలో కలిపి ఆ నీటిని మరిగించాలి. అనంతరం ఆ నీరు అరగ్లాస్ అయ్యాక స్టవ్ ఆర్పి ద్రవాన్ని వడకట్టి తాగేయాలి. ఇలా చేస్తే షుగర్ వెంటనే అదుపులోకి వస్తుంది. అలాగే ఉదయాన్నే పరగడుపున 8 గ్లాసుల నీటిని తాగి గంట పాటు వాకింగ్ చేయాలి. ఇలా చేసినా షుగర్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చు.

**ఇతర చిట్కాలు..**

ఇక బీట్‌రూట్ దుంప, మెంతి ఆకు లేదా మెంతుల పొడి, కలబంద, వేప, తులసి వంటి మొక్కల ఆకులను ఉదయం, సాయంత్రం తింటున్నా షుగర్ వ్యాధిని అదుపులోకి తేవచ్చు. అలాగే పొడపత్రి ఆకు చూర్ణం నిత్యం ఉదయం, సాయంత్రం భోజనానికి అర గంట ముందు నీళ్లలో కలిపి తాగాలి. దీని వల్ల కూడా షుగర్ గణనీయంగా అదుపులోకి వస్తుంది. ఇలా ఆయా చిట్కాలు, సూచనలను పాటిస్తుంటే షుగర్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. డయాబెటిస్‌ను అదుపు చేయవచ్చు. ఆరోగ్యంగా జీవించవచ్చు.

# తెల్ల ఆవాలు కూడా ఉంటాయని మీకు తెలుసా..?

## వీటితో ఎలాంటి లాభాలు కలుగుతాయంటే..?



రోజూ వంట చేసేందుకు అనేక రకాల పోపు దినుసులను వాడుతుంటారు. కూరల్లో వీటిని ఎక్కువగా వేస్తుంటారు. వాటిల్లో ఆవాలు కూడా ఒకటి. ఆవాలు అంటే సాధారణంగా అవి నల్లగా ఉంటాయి. కానీ మీకు తెలుసా..? వీటిల్లోనూ అనేక రకాలు ఉన్నాయి. అయితే మనకు మార్కెట్‌లో లభించే ఆవాలలో నలుపుతోపాటు తెలుపు రంగులోవి కూడా ఉంటాయి. ఇవి మరీ తెల్లగా ఉండవు, కాస్త క్రీమ్ కలర్‌లో ఉంటాయి. అయినప్పటికీ వీటిని తెల్ల ఆవాలు అనే పిలుస్తారు. అయితే నల్ల ఆవాలతోపాటు తెల్ల ఆవాలలోనే అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. తెల్ల ఆవాలను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. ఇవి పోషకాలను అందించడమే కాక, వ్యాధులను నయం చేసేందుకు కూడా సహాయం చేస్తాయి.

**జీర్ణ వ్యవస్థకు..**

తెల్ల ఆవాలను ఆహారంలో భాగం చేసుకుంటో నోట్లో ఉమ్మి ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. అలాగే జీర్ణ రసాలు కూడా ఎక్కువగా ఉత్పత్తి అవుతాయి. దీని వల్ల మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. ముఖ్యంగా ఆహారంలో ఉండే ప్రోటీన్లు, కొవ్వులు సులభంగా జీర్ణం అవుతాయి. తెల్ల ఆవాలను తినడం వల్ల ఆకలి పెరుగుతుంది. ఆకలి లేని వారు వీటిని తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. సాధారణంగా జ్వరం లేదా ఏదైనా వ్యాధి వచ్చిన కోలుకున్న వారికి ఆహారం తినాలనిపించదు. నోరంతా చేదుగా ఉంటుంది. కానీ తెల్ల ఆవాలను తినడం వల్ల ఈ సమస్య తగ్గుతుంది. అలాగే ఇవి ఫైబర్‌ను అధికంగా కలిగి ఉంటాయి. కనుక వీటిని తింటే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ముఖ్యంగా మలబద్ధకం తగ్గుతుంది.

**షుగర్ ఉన్నవారికి..**


తెల్ల ఆవాలలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. అనేక ఫినోలిక్ సమ్మేళనాలు, ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. కనుక తెల్ల ఆవాలను తింటుంటే ఆక్సీకరణ ఒత్తిడి, వాపులు తగ్గుతాయి. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. వీటిని తినడం వల్ల అనేక రకాల మినరల్స్ మన శరీరానికి లభిస్తాయి. తెల్ల ఆవాల్లో సెలీనియం అధికంగా ఉంటుంది. ఇది థైరాయిడ్ గ్రంథి పనితీరును మెరుగు పరుస్తుంది. అలాగే వీటిల్లో ఉండే మెగ్నిషియం నాడీ మండల వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. కండరాల నొప్పులను తగ్గిస్తుంది. రాత్రి పూట నిద్రలో కాలి పిక్కలు పట్టుకుపోవడం తగ్గుతుంది. షుగర్ లెవల్స్ ను నియంత్రించడంలోనూ మెగ్నిషియం సహాయం చేస్తుంది. కనుక డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. అలాగే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారు తరచూ వీటిని తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.

**ఎముకల దృఢత్వానికి..**

తెల్ల ఆవాలలో క్యాల్షియం కూడా అధిక మొత్తంలో ఉంటుంది. ఇది ఎముకలు, దంతాలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. వీటిల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు కూడా ఉంటాయి. కనుక వీటిని వాడితే కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే కీళ్ల నొప్పుల నుంచి బయట పడవచ్చు. నొప్పులు, వాపులు తగ్గుతాయి. ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. తెల్ల ఆవాలను ఉపయోగించడం వల్ల ముక్కు దిబ్బడ నుంచి ఉపశమనం లభిస్తుంది. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. అలాగే వీటిల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి కనుక ఇవి సహజసిద్ధమైన యాంటీ బయోటిక్‌గా పనిచేస్తాయి. వీటి వల్ల రోగ నిరోధక శక్తి పెరిగి ఇన్‌ఫెక్షన్లను తగ్గించుకోవచ్చు. ఇలా తెల్ల ఆవాలు మనకు ఎంతో మేలు చేస్తాయి. వీటిని పొడిలా చేసి రోజూ ఆహారంలో కాస్త తీసుకోవచ్చు. దీంతో అనేక లాభాలను పొందవచ్చు.

# కళ్లు పొడిబారుతూ ఇబ్బందులు పడుతున్నారా..?

# అయితే వీటిని ప్రయత్నించండి..!



ఒకప్పుడు ప్రజలు రోజూ శారీరక శ్రమ అధికంగా చేసేవారు. కానీ ఇప్పుడు చాలా మంది కంప్యూటర్ల ఎదుట గంటల తరబడి కూర్చుని పనిచేస్తున్నారు. అలాగే స్మార్ట్ ఫోన్లు, టీవీల వాడకం పెరిగింది. దీంతో కళ్లపై ప్రభావం పడుతోంది. ఫలితంగా కళ్లు పొడిబారడం, ఎర్రగా మారి దురద పెట్టడం, కళ్లలో మంటలు వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు. అలాగే పోషకాహార లోపం కూడా చాలా మందిలో ఉంటోంది. దీని కారణంగా కంటి చూపు కూడా మందగిస్తోంది. దీంతో చిన్నారులు ఆ వయస్సు నుంచే కళ్లద్దాలను వాడాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే కళ్లు పొడిబారడం అంటే కళ్లలో ఉండే తేమ తగ్గిపోవడం అని చెప్పవచ్చు. మన కళ్లను ఎప్పుడూ తేమగా ఉంచేందుకు గాను కళ్లలో కొన్ని ద్రవాలు ఎల్లప్పుడూ స్రవించబడుతూ ఉంటాయి. అందుకనే కళ్లపై భారం పడకుండా ఉంటుంది.

**ఇతర సమస్యలు కూడా..**

అయితే డిజిటల్ తెరలను అధికంగా చూడడం వల్ల సాధారణంగా కళ్లను ఎక్కువ సేపు తెరిచి ఉంచుతారు. దీంతో కళ్లలో ఉండే ద్రవాలు త్వరగా తగ్గుతాయి. ఈ కారణంగా కళ్లు పొడిబారతాయి. అనంతరం కళ్లు ఎర్రగా మారి దురదలు పెడతాయి. అయితే కళ్లు పొడిబారేందుకు కేవలం డిజిటల్ తెరలు మాత్రమే కాకుండా పలు ఇతర కారణాలు కూడా ఉంటాయి. కళ్లకు సరైన రక్షణ లేకపోవడం, దుమ్ము, ధూళిలో ఎక్కువగా గడపడం వంటి కారణాల వల్ల కూడా కళ్లు పొడిగా మారుతాయి. అయితే కళ్లు పొడిబారే వారిలో కేవలం కళ్లు ఎర్రగా మారడం, దురద పెట్టడం మాత్రమే కాకుండా పలు ఇతర లక్షణాలు కూడా కనిపిస్తాయి. కొందరికి కళ్లు పొడిబారితే తలనొప్పి వస్తుంది. అలాగే కళ్లలో కూడా నొప్పిగా ఉంటుంది. కొందరికి కళ్లు మంటగా అనిపిస్తాయి. మసకగా కూడా కనిపిస్తాయి. అలాగే ఆందోళనగా కూడా ఉంటుంది. ఈ క్రమంలో కొన్ని జాగ్రత్తలను పాటిస్తే ఈ సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చు. అలాగే కళ్లు ఆరోగ్యంగా, సురక్షితంగా ఉంటాయి.

**ఆహారాలు..**

కళ్లు పొడిబారిపోయి చాలా ఇబ్బందిగా ఉంటే కళ్లపై ఆవిరి పట్టడం ద్వారా పొడిబారిన కళ్లు మళ్లీ సాధారణం అవుతాయి. దీంతో కళ్లలో ఉండే ఎరుపుదనం, దురదలు కూడా తగ్గుతాయి. అలాగే గోరు వెచ్చని నీళ్లను వాటర్ బ్యాగ్‌లో పోసి ఆ బ్యాగ్‌ను కళ్లపై ఉంచి మసాజ్ చేసినట్లు రాయాలి. దీంతో కూడా కళ్లు పొడిబారడం తగ్గుతుంది. అదేవిధంగా అవిసె గింజలు, సోయాబీన్, చియా విత్తనాలు, చేపలు, వాల్ నట్స్, కోడిగుడ్లను ఆహారంలో భాగం చేసుకుంటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి కళ్ల ఆరోగ్యానికి మేలు చేస్తాయి. కనుక వీటిని తరచూ తింటుంటే కంటి సమస్యలు తగ్గుతాయి. కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. ఇక కంప్యూటర్ల ఎదుట ఎక్కువ సేపు కూర్చుని పనిచేసేవారు 20-20-20 రూల్‌ను పాటించాలి. అంటే.. 20 నిమిషాలకు ఒకసారి 20 సెకన్ల పాటు 20 అడుగుల దూరంలో ఉండే వస్తువులను చూడాలి. దీంతో కళ్లపై భారం పడకుండా అడ్డుకోవచ్చు. కళ్లు పొడిబారకుండా ఉంటాయి.

**ఇలా చేయకూడదు..**

ప్రస్తుతం చాలా మంది స్మార్ట్ ఫోన్లను అధికంగా ఉపయోగిస్తున్నారు. అలాగే టీవీల్లో గంటల తరబడి ఓటీటీలను చూస్తూ అదే ప్రపంచంలో మునిగి తేలుతున్నారు. వాస్తవానికి ఇలా గంటల తరబడి డిజిటల్ తెరలను చూడడం కళ్లకు అసలు మంచిది కాదు. దీని వల్ల కళ్లలో ఉండే తేమ చాలా వరకు తగ్గిపోతుంది. ఫలితంగా కళ్లు పొడిబారడం ఎక్కువవుతుంది. అప్పుడది మరింత ఎక్కువ సమస్యను సృష్టిస్తుంది. ఇది దీర్ఘకాలంలో కళ్లపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. కళ్ల పొరలు దెబ్బ తినేందుకు అవకాశాలు ఉంటాయి. కనుక వైద్యులు ఫోన్లు, కంప్యూటర్లు, టీవీలను ఎక్కువ సేపు చూడవద్దని చెబుతారు. అయితే ఇవి లేకుండా ఉండాలంటే ప్రస్తుతం అసాధ్యమనే చెప్పవచ్చు. కానీ వీలైనంత వరకు వీటికి దూరంగా ఉండే ప్రయత్నం చేయాలి. దీని వల్ల కళ్లు పొడిబారకుండా సురక్షితంగా ఉండవచ్చు.

# అధిక బరువు తగ్గాలని చూస్తున్నారా..?

# అయితే ఈ ఆయుర్వేద సూత్రాలను పాటించండి..!



అధిక బరువును తగ్గించుకోవడం చాలా కష్టంగా ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే. అధిక బరువు చాలా సులభంగా పెరుగుతారు. కానీ బరువు తగ్గడం చాలా అవస్థగా అనిపిస్తుంది. బరువు పెరిగేందుకు అనేక కారణాలు ఉంటాయి. అయితే అధికంగా ఉన్న బరువును తగ్గించుకునేందుకు చాలా మంది అనేక రకాల ప్రయత్నాలు చేస్తుంటారు. రోజూ వ్యాయామం చేయడం, పౌష్టికాహారం తీసుకోవడం, వేళకు నిద్రించడం చేస్తారు. ఈ క్రమంలోనే సరైన జీవనశైలిని పాటిస్తేనే బరువును తగ్గించుకోవడం తేలికవుతుంది. అయితే బరువు తగ్గేందుకు పలు ఆయుర్వేద సూత్రాలు కూడా ఎంతో మేలు చేస్తాయి. వాటిని పాటించడం వల్ల కేవలం బరువు తగ్గడం మాత్రమే కాదు, ఇంకా అనేక ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి.

**కరక్కాయ పెచ్చులు..**

బరువు తగ్గాలని చూస్తున్న వారు ఆయుర్వేద ప్రకారం రోజూ ముల్లంగి రసాన్ని తాగుతుంటే ఎంతో ఫలితం ఉంటుంది. ముల్లంగి రసాన్ని పూటకు 3 టీస్పూన్ల చొప్పున రోజుకు 3 సార్లు తీసుకోవాలి. దీని వల్ల శరీరంలో కొవ్వు చేరకుండా ఉంటుంది. బరువు తగ్గేందుకు ఈ రసం సహాయం చేస్తుంది. అలాగే కరక్కాయ పెచ్చులను చూర్ణం చేయాలి. దాన్ని అర టీస్పూన్ మోతాదులో తీసుకుని అందులో అంతే మోతాదులో తేనె లేదా వేడి నీరు కలపాలి. ఈ మిశ్రమాన్ని రెండు పూటలా తీసుకోవాలి. ఇలా చేస్తున్నా కూడా ఎంతో ఉపయోగం ఉంటుంది. అదేవిధంగా రేగు చెట్టు ఆకులను చిన్న ముద్దగా చేసి ఉలవచారు లేదా శనగలతో చేసిన చారుతో కలిపి తీసుకోవాలి. ఇది కూడా ఫలితాన్ని ఇస్తుంది. అలాగే ప్రతి రోజూ ఉదయం పరగడుపునే ఒక తమలపాకులో 5 మిరియాల గింజలను చుట్టి తిని వెంటనే ఒక గ్లాసు నీటిని తాగాలి. ఈ చిట్కా కూడా బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.

**తేనె..**

ఆముదం ఆకులను కాల్చి బూడిద చేసి నిల్వ చేసుకోవాలి. ఆ మిశ్రమాన్ని చిటికెడు చొప్పున తీసుకుని అందులో చిటికెడు ఇంగువ పొడిని కలిపి రెండు పూటలా బియ్యం కడిగిన నీళ్లతో కలిపి తీసుకోవాలి. అలాగే అర టీ స్పూన్ వాయు విడంగాల చూర్ణాన్ని తేనెతో కలిపి రెండు పూటలా తీసుకుంటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఇక బరువు తగ్గేందుకు గాను పలు ఆయుర్వేద సూచనలను కూడా పాటించాల్సి ఉంటుంది. రోజూ ఆహారంలో అన్ని రుచులు కలిసిన పదార్థాలు ఉండేలా చూసుకోవాలి. అన్ని రుచులు ఉన్న ఆహారాలను రోజూ తినాలి. వేపుళ్లకు బదులుగా సాధారణ కూరలను తినాలి. భోజనం చేసినప్పుడల్లా జీర్ణాశయంలో కొద్దిగా ఖాళీ ఉండేట్లు తినాలి. అవసరం అయితే తక్కువ మొత్తంలో ఎక్కువ సార్లు భోజనం చేయాలి. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.


**ఆయుర్వేద సూత్రాలు..**

బరువు తగ్గాలని చూస్తున్నవారు వ్యాయామానికి ముందు 2 టీస్పూన్ల తేనెను ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కలిపి తాగాలి. దీని వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. బరువు తగ్గుతారు. అలాగే ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారాలను రోజూ తీసుకోవాలి. ఓట్స్, బార్లీ, చిరుధాన్యాలు, ఏడాది పాతబడిన బియ్యం, బ్రౌన్ రైస్ వంటివి తింటుంటే ఫలితం ఉంటుంది. అదేవిధంగా ఎట్టి పరిస్థితిలోనూ చల్లని నీళ్లను తాగరాదు. గోరు వెచ్చని నీళ్లనే తాగాల్సి ఉంటుంది. అలాగే మరీ చల్లగా లేదా మరీ వేడిగా ఉండే నీళ్లను స్నానానికి ఉపయోగించకూడదు. దీని వల్ల బరువు తగ్గడం కష్టమవుతుంది. కేవలం గోరు వెచ్చని నీళ్లను మాత్రమే స్నానానికి వాడాలి. అలాగే ఆహారంలో పెరుగుకు బదులుగా పలుచని మజ్జిగను తీసుకుంటుంటే ఉపయోగం ఉంటుంది. ఇలా పలు చిట్కాలు, ఆయుర్వేద సూత్రాలను పాటిస్తే చాలా సులభంగా బరువు తగ్గవచ్చు.



**మిరుమిట్లు గొలిపే దివా దిశా పటానీ స్పాట్‌లైట్‌ని దొంగిలించింది**

# ఆ నటుడికి మాత్రం టాలీవుడ్ కలిసి రాలే!



మాధవన్ అలియాస్ మ్యాడీ గురించి పరిచయం అవసరం లేదు. ఒకప్పటి లవర్ బోయ్. తమిళ అనువాద చిత్రాలతో తెలుగులోనూ ఎంతో ఫేమస్ అయిన నటుడు. సౌత్ లో దాదాపు అన్ని భాషల్లోనూ నటించాడు. హిందీ సహా ఇంగ్లీష్ లో కొన్ని సినిమాలు చేసి అంతర్జాతీయంగానూ గుర్తింపు దక్కించుకున్నాడు. సెకెండ్ ఇన్నింగ్స్ లో వైవిధ్యమైన పాత్రలతో సంచలనంగా మారుతున్నారు. వయసు 55 అయినా? 70-80 ఏళ్ల వయసు గల పాత్రలు సైతం పోషిస్తూ వెలిగిపోతున్నారు. ఇటీవలే రిలీజ్ అయిన %-%ధురంధర్%-% లో స్పై అజిత్ దోబాల్ పాత్రలో ప్రేక్షకుల్ని అలరించిన సంగతి తెలిసిందే.

**సర్ ప్రైజ్ చేసిన మ్యాడీ:**

కొన్ని నిమిషాల పాటు ఆ పాత్ర పోషించింది? మాధవన్ నా? అన్న సందేహం రాక మానదు. అంతగా దోబాల్ ఆహార్యంలో ఒదిగిపోయాడు. సెటిల్డ్ పెర్ఫార్మెన్స్ తో ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నాడు. బాలీవుడ్ టెలివిజన్ షోతోనూ ఆకట్టుకోవడం మాధవన్ ప్రత్యేకత. రకరకాల సిరీస్ ల్లోనూ తనదైన ముద్ర వేసాడు. టెలివిజన్ పై దాదాపు మూడు దశాబ్దాల ప్రయాణం ఆయన సొంతం. ఆ కారణంగానే బాలీవుడ్ లో అనతి కాలంలో బిగ్ స్టార్స్ సరసన స్థానం సంపాదించగలిగాడు. ఇక తమిళ్ లో మ్యాడీ క్రేజీ గురించి చెప్పాల్సిన పనిలేదు.

**టాలీవుడ్ లైట్ తీసుకుందా:**

కానీ టాలీవుడ్ లో మాత్ర అంతగా ఫేమస్ కాలేకపోయాడు. అతడి సెకెండ్ ఇన్నింగ్స్ కూడా ఏమంత గొప్పగా సాగడం లేదు. సెకెండ్ ఇన్నింగ్స్ లో %-%సవ్యసాచి%-, -%నిశబ్దం%-% లాంటి స్ట్రెయిట్ చిత్రాల్లో నటించినా? వాటి వైఫల్యంతో రీచ్ అవ్వలేదు. అయితే ఇక్కడ మరో వెర్షన్ కూడా వినిపిస్తోంది. మాధవన్ శైలి, ఇమేజ్ కి తగ్గ రోల్స్ టాలీవుడ్ నుంచి పడలేదు అన్న వాదన కూడా వినిపిస్తోంది. ఇక్కడ దర్శకులు కూడా మ్యాడీ సీరియస్ గా తీసుకోని కారణం కూడా కనిపిస్తోంది. మన దర్శక, రచయితలు రాసే పాత్రలకు మాధవన్ సూట్ కాదని కొందరి అభిప్రాయం.

**రెండు చిత్రాలతో బిజీ:**

కానీ మారిన టాలీవుడ్ ట్రెండ్ నేపథ్యంలో? మాధవన్ తెలుగు సినిమాలకు పర్ఫెక్ట్ ఛాయిస్ గా మరికొంత మంది భావిస్తున్నారు. ఫహాద్ పాజల్, సముద్రఖని, పృధ్వీరాజ్ సుకుమారన్ లాంటి నటులు పోషిస్తోన్న పాత్రలకు మాధవన్ ని ఓ ప్రత్యామ్నాయంగా భావించొచ్చు అని అభిప్రాయపడుతున్నారు. మరి పాన్ ఇండియా దర్శకుల ఆలోచనలు ఎలా ఉన్నాయో తెలియాలి. ప్రస్తుతం మాధవన్ తమిళ్ లో %-%జీడీ నాయుడు%-% బయోపిక్ లో నటిస్తున్నాడు. అలాగే మరో కోలీవుడ్ చిత్రంలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నాడు.

# దీపికా పదుకొణే సౌత్ వైపు రానే రాదా?



బాలీవుడ్ హీరోయిన్ దీపికా పదుకొణే %-%కల్కి 2898%-% తో టాలీవుడ్ లో లాంచ్ అవ్వడం..అటుపై దర్శక, నిర్మాతలతో తలెత్తిన పని గంటలు..పారితోషికం వివాదం కారణంగా పార్ట్ 2 నుంచి వైదొలిగిన సంగతి తెలిసిందే. ఈ సినిమా నుంచి దీపకను తొలగించినట్లు నిర్మాణ సంస్థ అధికారింగా ప్రకటించింది. దీంతో ప్రాజెక్ట్ నుంచి ఆమె వెళ్లలేదు తామే తీసేసాం అన్నది అక్కడ హైలైట్ అయింది. మీలాంటి వాళ్లతో మాకు వర్కౌట్ అవ్వదు. ఇండస్ట్రీలో నువ్వు నేర్చుకోవాల్సింది..తెలుసుకోవాల్సింది ఇంకా చాలానే ఉందంటూ చిన్న పాటి క్లాస్ పీకిందా సంస్థ.

**యంగ్ హీరో చిత్రంతోనే చర్చ:**

ప్రతిగా దీపికా పదుకొణే కూడా తాను ఇవ్వాలనుకున్న వివరణ ఇచ్చేసింది. ఇదంతా గతం. మరి అమ్మడు మళ్లీ సౌత్ లో లాంచ్ అవుతుందా? ప్రత్యేకించి టాలీవుడ్ లో రీలాంచ్ అవుతుందా? అన్నదే ఆసక్తికరం. ప్రస్తుతం బాలీవుడ్ లో అమ్మడు కమిట్ అవుతోన్న సినిమాలు చూస్తుంటే? టాలీవుడ్ పై అక్కసుతోనే అక్కడ యంగ్ హీరోలకు ఒకే చెబుతుందా? అన్న చర్చ ఫిలిం సర్కిల్స్ లో జరుగుతోంది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ లాంటి నటుడితో సినిమా వదిలేసి అక్కడ యంగ్ హీరోతో ఓ సినిమాకు కమిట్ అయింది.

**బన్నీతో ముందే కమిట్ మెంట్:**

ఇప్పటికిప్పుడు ఆ సినిమాకు కమిట్ అవ్వడానికి కారణం ఆ హీరోని తక్కువ చేయడమే కారణమా? అన్న సందేహాలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ఇక్కడే బన్నీ 22వ చిత్రంలో నటిస్తోంది కదా? అన్న సందేహం రావడం సహజమే. అయితే %-%కల్కి 2%-% తో ఎగ్జిట్ అవ్వడానికి ముందే బన్నీ ప్రాజెక్ట్ లో భాగమైంది. అప్పటికే కొన్ని నెలలుగా ఆ చిత్ర దర్శక, నిర్మాతలతో చర్చలు జరుగుతున్నాయి. అడ్వాన్స్ కూడా తీసుకుంది. అగ్రిమెంట్ మీద సంతకాలు కూడా పెట్టింది.

**కన్నడ ఛాన్సులు ఎందుకు వదులకుంటుంది?**

ఇలాంటి తరుణంలో ఆ సినిమా నుంచి తప్పుకుంటే? చిక్కులు తప్పవు. ఈ కారణంగా ఆ ప్రాజెక్ట్ లో భాగమైంది? అన్నది ఓ వెర్షన్ గా వినిపిస్తోంది. తెలుగు లో ఇదే దీపిక చివరి సినిమా అవుతుందని భావిస్తున్నారు. %-%కల్కి 2%-% విషయంలో జరిగిన అవమానం నేపథ్యంలో సౌత్ లో ఆమె సినిమాలు చేసే అవకాశాలు పెద్దగా ఉండక పోవచ్చని కొందరు అభిప్రాయపడుతున్నారు. సౌత్ పై అంత ఆసక్తి ఉంటే సొంత పరిశ్రమ కన్నడలో అవకాశాలు ఎందుకు వదులుకుంటుంది? అన్న డౌట్ కూడా రెయిజ్ అవుతోంది. మరి ఈ ప్రచారాలపై దీపిక ఎలా స్పందిస్తుందో చూడా లి. ప్రస్తుతం దీపికా పదుకొణే తన ఆస్థాన హీరో షారుక్ ఖాన్ తో కలిసి %-%కింగ్%-% లో నటిస్తోన్న సంగతి తెలిసిందే.

# స్టార్ హీరో వారసుడు ఇలా వీక్ అయితే ఎలా?



కార్తీక్ తమిళ నటుడైనా? తెలుగు అభిమానుల మెచ్చిన ఒకప్పటి స్టార్. %-%సీతాకొకచిలుక - చిత్రంతో నాటి యువత మనసు దోచిన హీరో. ఒక్క సినిమా అతడికి ఎనలేని క్రేజ్ ని తీసుకొచ్చింది. తమిళ నటుడైనా? తెలుగు నటుడిగా ప్రేక్షకులకు ఎంతో దగ్గరయ్యాడు. తెలుగులో అతడు పెద్దగా సినిమాలు చేయలేదు గానీ కార్తీక్ అంటే తెలియని తెలుగు వారు ఉండరు. కోలీవుడ్ లోనే నటుడిగా స్థిరపడ్డారు. ఆ స్టార్ తనయుడే గౌతమ్ కార్తీక్ తెలుగు ఆడియన్స్ సుపరిచిమతే. మణిరత్నం దర్శకత్వం వహించిన %-%కడలి%-% సినిమాతో గౌతమ్ కార్తీక్ హీరోగా ఎంటర్ అయ్యాడు.తండ్రి ఫీచర్స్ ఉన్న గౌతమ్ పెద్ద స్టార్ అవుతాడని అంతా అనుకున్నారు. టాలీవుడ్ ఆడియన్స్ కు గౌతమ్ కనెక్ట్ అవుతాడని తొలి సినిమా సమయంలో ఫిలిం సర్కిల్స్ లో పెద్ద ఎత్తున చర్చా జరిగింది. కానీ గౌతమ్ కార్తీక్ మాత్రం ఇంత వరకూ తెలుగు ఆడియన్స్ రీచ్ అవ్వలేకపోయాడు. కెరీర్ ప్రారంభమై దశాబ్దం దాటినా? ఇప్పటికీ అతడి ప్రతిభ కోలీవుడ్ కే పరిమితమైంది. హీరోగా 15 సినిమాలకు పైగా చేసాడు. కానీ ఆ చిత్రాలేవి కనీసం తెలుగు లోకి అనువాదం కూడా అవ్వలేదు. తొలి సినిమా - కడలి- కూడా ప్లాప్ అయింది. అనంతరం చేసిన సినిమాలేవి అనువదించే సాహసం ఏ నిర్మాత చేయలేదు.

రెండేళ్ల క్రితం వరకూ కోలీవుడ్ లో యాక్టివ్ గానే పని చేసాడు. ఆ తర్వాత మళ్లీ కొంత గ్యాప్ ఇచ్చాడు. ప్రస్తుతం హీరోగా ఓ మూడు సినిమాలు చేస్తున్నాడు. -క్రిమినల్- మిస్టర్ ఎక్స్-రన్నింగ్ ఔట్ ఆఫ్ టైమ్%-% అనే చిత్రాల్లో నటిస్తున్నాడు. మరి వీటికైనా తెలుగు అనువాదం ఉంటుందా? ఉండదా? అన్నది చూడాలి. ఇప్పటికే నటుల మధ్య టఫ్ కాంపిటీషన్ నడుస్తోంది. అన్ని పరిశ్రమల్లోనూ వారసలు హవా కొనసాగుతోంది. ఈ పోటీని తట్టుకుని మార్కెట్లో నిలబడాలంటే? అంత సులభం కాదు. కష్టంతో పాటు వ్యూహాత్మకంగా అడుగులు వేయాలి.

మరి గౌతమ్ కారిక్ లో అలాంటి క్వాలిటీలు ఉన్నాయా? లేవా? అన్నది అతడి సక్సెస్ మాత్రమే డిసైడ్ చేస్తుంది.అలాగే గౌతమ్ కోలీవుడ్ మినహా ఇంత వరకూ ఇతర భాషల్లో కూడా సినిమాలు చేయలేదు. గూటిలో పక్షిలా సొంత పరిశ్రమకే పరిమితయ్యాడు. మరి కొత్త ఏడాది గౌతమ్ కెరీర్ పరంగా కొత్త నిర్ణయాలు తీసుకుంటాడా? అన్నది చూడాలి.